


# ప్రముఖాంధ్ర

ప్రపంచ తెలుగుల మానస పత్రిక

మే 2018

సంపుటి : 24 **280** సంచిక : 5




# 'అమ్మ' ఎంత మధురమో – అమ్మ భాష అంత మధురం

అన్నీ యిస్తూ, అన్ని సౌకర్యాలూ కూరుస్తూ, ఇసుమంత పసి 'పసిడి' సిరుల 'పెద్దగా' చేసేది 'అమ్మయే' అమ్మను మించిన మధురమేదీ యీ 'అవధను' లేదు. అందుకే పుత్రపౌత్రధనం ధాన్యం హస్త్య శ్వాదిగవే రధమ్–ప్రజానాం భవసి మాతా ఆయుష్మంతం కరోతిమామ్' అన్నారు. పుత్రులు, మనుమలు, ధనం, ధాన్యం, ఏనుగులు, గుర్రాలు, గోవులు, రధాలు, సకల సంపదలతో బాటు, ఆయుష్షను ప్రసాదిస్తూ ఆయుష్మంతునిగా, ఐశ్వర్యవంతునిగా, దానవంతునిగా, ధర్మవంతునిగా, జ్ఞానవంతునిగా ఆశీర్వదించకలిగే శక్తిమాత అమ్మ మాత్రమే అన్నది పురాణ గతమంత్రం. అమ్మ హృదయం అమృత హృదయం 'అమ్మ' అనే పదం అతిమధురపదం అందమైన పదం అన్న విషయాన్ని ఇటీవల ఆంగ్లం అంతగా తెలియని 102 దేశాల్లోని 4000 మంది వక్కాణించి చెప్పారు. తల్లిభాష విలువ తల్లి పాలతో సమమని బ్రిటీష్ కౌన్సిల్ తేల్చి చెప్పింది.

బ్రిటీష్ కౌన్సిల్ వారు తమ 70వ వార్షికోత్సవ సందర్భముగా భాషలోని ఏ పదానికి విలువ, విశిష్టత, విమలత్వం కలదనే విషయంలో ఓ సర్వే నిర్వహిస్తూ 70 అందాల పదాలను పేర్కొని 102 దేశాల్లోని విశిష్ట ప్రముఖులను ఎన్నిక చేసి పంపగా 'అమ్మ' అని అర్థం వచ్చే Mother అనే పదాన్ని అత్యంత మనోహరమైన, మంజులమైన, మధురమైన, మధురాతి మధురమైన, సుందరాతి సుందరమైన పదంగా నిర్ణయించడం మహత్తర విషయమన్నారు గ్రెజ్ సెల్బీ అనే బ్రిటీష్ కౌన్సిల్ ప్రతినిధి. భాష ఏదైనా కావచ్చును, జాతి పదానికీ, 'అమ్మ–భాష'కు ఉన్న విశిష్టతను గుర్తించే భారత భారతి భాషయైన 'తెలుగు' 'అ'తో ప్రారంభమై 'అం'తో ఆనందం పండిస్తున్నది. ఆశీర్వదించు మము అమ్మా!

# భారతీయ ధర్మగుణం కూడా వలస పోతుంది! స్వార్థం నడినెత్తి సూర్య తాపంలా విజృంభిస్తూంది

బలి శిబి వంటి చక్రవర్తులు, రతి దేవుడు, తమ్ము తాము అర్పించుకున్న ధర్మమూర్తులు. ధర్మగుణానికీ, దాతృత్వానికీ భారతదేశాన్ని మించిన దేశం ప్రపంచ చరిత్రలో లేనేలేదు.

అలాటి ఈ పవిత్ర భారతదేశంలో శ్రీమంతులూ, శ్రీమంతుల దారుణాలకు అంతే లేకుండా ఉన్నది. దోచుకోవడమన్నదే విధానమై పోయింది.

అమెరికాలోని అతి గొప్ప వ్యాపారవేత్త, ధనవంతుల్లో రెండవ స్థానంలో ఉన్న వారన్ బఫెట్ తన ఆస్తుల్లోని 85వ శాతం సంపదను ధర్మసంస్థలకూ సేవా సంస్థలకూ విరాళమివ్వ నిర్ణయించాడు. సుప్రసిద్ధ ఆంగ్ల చిత్ర ఫైర్ బ్రాండ్ నాయకుడు జాకీచాన్ తన సగం ఆస్తులను అనగా 50 కోట్ల హాంకాంగ్ డాలర్లను పేదప్రజలకు యివ్వడానికి నిర్ణయించి మిగతాది తన భార్యా పిల్లలకూ వ్రాసి యిచ్చేశాడట. కోట్లమీద ఆస్తులు కలిగీ, ఇంకనూ కోట్లు కోట్లు ఆస్తులను ఆర్జిస్తున్న మన శ్రీమంతులు చిల్లర కాసును సహితమూ ధర్మం చేయడానికి సహించరు.




సినిమావాళ్ళ విషయం చెప్పనే అక్కర్లేదు. క్రికెట్టు ఆడి ఇస్తామనీ, నాటకాలు ఆడి ఇస్తామనీ చెప్పడమే తప్ప జేబులోని పైసా విదపరు.

బుధజన విధేయుడు

– గోటేటి శ్రీరామారావు


Editor : **GOTETI SRI RAMA RAO**, Printed, Published & Owned by **G.V.RAO**, Associate Editor at **GOTETI GRAPHICS**, 16 (64), Thambiah Reddy Road, West Mambalam, Chennai - 33.
Phone : 91-44-24742091, 91-44-23716322, 91-44-24894145 - Tele Fax : 91-44-23716322
**www.pramukhandhra.org/E.mail : pramukhandhra95@gmail.com**
**YEARLY SUBSCRIPTION : RS. 216/- PROMOTERS SUBSCRIPTION : RS. 2116/-**




**గురజాడ అప్పారావు**
**గుర్తుపెట్టిన కావ్యాంశాలూ పాత్రలూ**
**పరిపూర్ణ రస సిద్ధిని పొందాయ్!**
**కన్యాశుల్కమా! నీవు గురజాడ వారి**
**వెయ్యేండ్ల వర్ధంతినీ జరుపుతావమ్మా!**
**దీర్ఘాయురస్తు! వెయ్యేండ్ల ఆయురారోగ్య**
**సిద్ధిరస్తు! తథాస్తు!**

# విశ్వ మహాదృశ్యకావ్యం
# కన్యాశుల్కం

కన్యాశుల్కం నాటకమొక మహాకావ్యం. దాని సృజనకారుడు గురజాడ (1862-1915) ఆయన సాహిత్య తాత్త్విక్తా మూలాల నేపథ్యం అపారం. గిడుగు, గురజాడల విజయనగరంలోని మహారాజావారి ఉన్నత పాఠశాలలో సహపాఠులు. ఆ ఇద్దరు మిత్రులూ ఆంగ్లం, సంస్కృతం, చరిత్రలను అమిత శ్రద్ధతో అధ్యయనం చేసారు. ఆంగ్ల, సంస్కృత భాషల ద్వారా ప్రపంచ సాహిత్యాన్ని ప్రాచీన భారతీయ సాహిత్యాన్ని గురజాడ చదివారు. మామూలు అర్థంలో కాదు విస్తృతార్థంలో చదివాడు. ఇంకా ఎంతో చూసాడు. మానవ మూల ప్రతినే పరిశీలించారు.

గురజాడకున్న గ్రంథ పరిచయమెంతటిదంటే భారతీయ సాహిత్యంలో కానీ, ప్రపంచ సాహిత్యంలో గానీ డార్విన్ పరిణామ సిద్ధాంతం (1859)తో సహా ముఖ్యమైనదేదీ ఆయన దృష్టిని తప్పించుకోలేదు. పరిచయాలకొస్తే, జాతీయ జీవనం లోని ప్రముఖులతో సంబంధం పెట్టుకున్నారు. ఆంధ్ర, కర్ణాటక, తమిళనాడులోని భాషా శాస్త్రజ్ఞులతో, శాసన పరిశోధకులతో ఆయన సన్నిహిత సంబంధాలు ఏర్పరచు కున్నారు. అంతే కాకుండా ప్రపంచంలోని వివిధ నాగరికతల ఆవిర్భావ, పరివర్తన దశలలో అందరి సుఖాన్ని కాంక్షించడమే కాకుండా, మనిషిని మించినదేదీ లేదనే మానవతావాద ప్రవచనాలుగా వ్యక్తమైన 'సర్వేజనా సుఖినోభవంతు', 'నమనుష్యాత్ శ్రేష్ఠతరం హికించిత్ 'నహిజ్ఞానేన సదృశమిహ విద్యతే' (భారతీయ తత్త్వశాస్త్రాలు), గొప్ప ఆకాంక్షలూ, ఆలోచనలు, సామాజిక ఆచరణా వైఫల్యం వలన ఏ పరిణామాలకు దారి తీసి సామాజిక జీవితం పతనమయిందో గురజాడ గ్రహించాడు. తనకంటే ముందు స్వేచ్ఛకు పీఠం వేసి, హేతువును ఆయుధంగా చేసుకొని, మూఢ విశ్వాసాల్ని ఘాటుగా విమర్శించి అమానవీయ విలువల్ని క్షీణ సంస్కృతిని ప్రతిఘటించిన వేమన నుంచి స్ఫూర్తినీ, పాశ్చాత్య సాహిత్యం, తత్త్వశాస్త్రాల నుంచి తాత్త్వికతనూ పొంది తానొక సుస్థిర మార్గాన్ని వేసుకున్న దార్శనికుడు. తాత్త్విక మానవతావాదం, హేతువాదం, ఆశావాదాల సమ్మేళనమే గురజాడ. 'కాల్పానిక కథ నుంచి రచయితలు ఇతివృత్తాలను ఎందుకు స్వీకరిస్తారో అర్థం కాక నాకు ఆశ్చర్యం వేసింది. ఈ కారణాల వల్ల నేను వాస్తవిక జీవితం నుంచి సమకాలీన ఇతివృత్తాన్ని స్వీకరించి దానిని తెలుగున వాడుక భాషలో నాటకంగా రూపొందించాను' అని చెప్పుకున్నారు. అగస్టి కామే మానవవాదాన్ని, ఇబ్సెన్ పారిపర్య, అనువంశిక ప్రభావాల విశిష్టతనీ, షెల్లీ ప్రేమతత్త్వాన్నీ, బరన్స్ నాటుమాటల్లోని హాస్యాన్ని వ్యవహారిక భాషా వాదాన్ని సంఘ సంస్కరణవాదాన్ని గురజాడ తన ఒక్కడిలోనే కలిపేసుకున్నారు. కాబట్టే ఇంత గొప్ప నాటకాన్ని రాయగలిగాడు. బ్రిటీష్ ఆధునిక నాటకకర్త రాబర్ట్సన్ కాలం (1865) నుంచి వాడుక భాషలో వచ్చిన అన్ని ఆధునిక నాటకాలూ అనతి కాలంలోనే ప్రదర్శనకు దూరమై కనుమరుగయ్యాయి. ఈ నాటకంలోని సాంకేతిక సరంజామా ఇతరుల్లో గొప్ప సంస్కారాన్ని కలిగించడానికి ఉపయోగపడింది. ఆనాటి సామాజిక రుగ్మతలైన కన్యాశుల్కం, వితంతు పునర్వివాహం, వేశ్యా జీవిత సామాజిక విశ్లేషణ మొదలైన అంశాలు సజీవంగా చర్చించబడి కన్యాశుల్కాన్ని ఒక అపూర్వ కళాఖండంగా తీర్చిదిద్దాయి.

'కన్యాశుల్కం' తెలుగు వాడుక భాషలో వచ్చిన ఆదికావ్యం. ఈ నాటకం మొదటి ప్రదర్శన జరిగి (1892 ఆగస్టు 13) వందేళ్లయింది. జగన్నాథ విలాసినీ నాటక సమాజం సహా అబ్బూరి రామకృష్ణారావు, స్థానం నర్సింహారావు, కె. వెంకటేశ్వరరావు, రామచంద్రకాశ్యప, సోమయాజులు, రమణమూర్తి, ఎ.ఆర్. కృష్ణ మొదలైన నాటక బృందాలవారు అనేక ఔత్సాహిక నాటక సమాజాలవారు ఈ నాటకాన్ని వందలసార్లు ప్రదర్శించారు. నేటికీ ఈ నాటక ప్రదర్శన జరుగుతూనే ఉంది. ఆరేడు తరాలుగా జనం చూస్తూనే ఉన్నారు. ఇంకా చూస్తారు. ఎందువలన? శ్రీశ్రీ అన్నట్లు 'మానవత్వ సమానత్వానికి 'కన్యాశుల్కం' ఒక నివాళి' (1976) 'సాహిత్యంలో వాస్తవికతను ఇంత సమగ్రంగా ప్రదర్శించిన నాటకం ఈనాటి మనదేశంలో లేనేలేదు. అందుకే కన్యాశుల్కానికి అంతటి ఆదరణ.

ఆధునిక ఆంగ్ల నాటకాన్ని మహోన్నత స్థాయికి తీసుకుపోయిన ఘనత జార్జి బెర్నార్డ్‌షాకు దక్కుతుంది. ఆయన రాసిన మొదటి నాటకం 'విడోయర్స్ హౌసెస్' (Widowers houses) 1892 డిసెంబరు 9న మొట్టమొదటిసారిగా ప్రదర్శించ బడింది. కన్యాశుల్కం మొదటి ప్రదర్శన తరువాతే ఈ నాటక ప్రదర్శనమయ్యింది. ఈ కాలంలోనే రష్యన్ రచయితలైన గొగొల్, చెహోవ్‌లు ఆధునిక నాటక సృజన చేశారు. పాశ్చాత్య దేశాల్లో మహా మహా నాటక కర్తలున్న సమయంలోనే తెలుగునేల మీద గురజాడ అప్పారావు ఉన్నాడు. కన్యాశుల్కం ఈ మహామహుల రచనలు నేటికీ తీసిపోదు సరికదా ఏ దృష్టితో చూసినా వాటిల్లో మిన్న అనే చారిత్రక సత్యం ఈనాడు మనకు కన్పిస్తున్నది. 'నేను చదివినంతమట్టుకు విశ్వ సాహిత్యంలో మధురవాణితో సరిపోల్చగల పాత్ర మరొకటి లేదు' అన్న శ్రీశ్రీమాటలు గుర్తుకు తెచ్చుకోవాల్సిన అవసరం ఉంది. నూటపాతికేళ్ళుగా ఇంతటి ప్రజాదరణతో ప్రదర్శింపబడుతున్న నాటకం, ప్రపంచ నాటక రంగంలో లేదనడం అతిశయోక్తి కాదు' 'కన్యాశుల్కం' కేవలం నాటకం కాదు విశ్వమహాకావ్యం. మానవ జీవన లక్షణాల సమాహార దర్పణం.

(డాక్టర్ బివి.ఎ. రామారావు నాయుడు సౌజన్యంతో)



# సలలిత రాగసుధారససారం! భేష్! భేష్!

ఏ చెవీ శ్రవణ రంజితమైన రాగసంపుటి స్ఫుటీకరింపబడిన పదాల జాలువారుతనం జ్ఞాన సముద్రుడు, సముద్రాల రాఘవ ఆచార్యునికే చెల్లింది. స్వరకల్పన సుసర్ల దక్షిణామూర్తికే అబ్బింది. మంగళంపల్లి బాలమురళీకృష్ణ గళానికే వన్నె తెచ్చింది, కమలాకర కామేశ్వరరావు దృశ్యీదర్శీకరణకే వన్నె కూర్చింది!– ఆనాటి నుంచీ ఈనాటివరకూ అలాటి సలలిత సమనోహరం వెండితెరపై సుకృతాకృతం కాలేదు. అందుకే ఆనాటి తెరను వెండితెర అన్నారు!

ఇతిహాస పురాణాలను తెరపై సుకృతీకరణం చేసింది తెలుగువారే! పాండవులు లేకుండా 'మాయాబజార్' చూపించినా తెలుగువారే! విరాటపర్వాకృతిని విస్తృతీ కరించి దృశ్యీకరించినా తెలుగువారే ముందు నిలిచారు. వారికి ముందుగానీ, వెనుక గానీ ఏ వొక్క అన్యభాషీయుడూ ఇంతటి అనన్యమైన ప్రతిభా విశేషాన్ని చూపలేదు.

ఐదున్నర దశాబ్దాల కనన్తరమ్‌కూడా నర్తనశాల వంటి చిత్రం ఏ భాషలోనూ రాలేదు. సముద్రాల రాఘవాచార్య కథా కథనం రచన, కమలాకరకామేశ్వరరావు వంటి దర్శనక నిపుణత్వం, సుసర్ల దక్షిణామూర్తి వంటి సంగీత స్వరకల్పనం, వెంపటి పెద సత్యం వంటి నృత్య కల్పనం, ఎన్టీరామారావు ప్రత్యేక దృష్టిని నిలిపి నటించిన బృహన్నల పాత్ర పోషణం– వేటికవే ప్రత్యేకతలు. బ్రహన్నలగా ఎన్టీరామారావు, విరాట్పుత్రిగా ఎల్. విజయలక్ష్మి అందుకోసమే పుట్టారేమో!

వేయిపడగలెత్తి శేషుడు ఆడినట్లుగా నర్తనశాల భ్రమింపజేసింది. అప్పటికీ ఇప్పటికీ ఆ నర్తనశాలను మించిన చిత్రం రాలేదు.

ఎన్టీరామారావు, ఎస్వీరంగారావు, సావిత్రి, రేలంగి, ఎల్విజయలక్ష్మి– ఇలా ఒక్కొక్కరు ఆ చిత్రానికి కారణ జన్ములైతే, ఆ పాటకే పుట్టినట్లుగా మంగళంపల్లి బాలమురళీకృష్ణ, ఆపాట స్వరాను గుణ్యమైన నర్తనానికే పుట్టినట్లు ఎల్విజయలక్ష్మి జన్మసార్థకం చేసుకున్నారు. ఎస్వీరంగారావు కీచకపాత్ర పోషణ విదేశీ చిత్రాభిమానుల మదిలో చెరగని ముద్రవేసుకున్నది.

నిర్మాత శ్రీధరరావు సుముఖంలో 55 ఏండ్ల తరువాత రష్యను హాలులో ప్రదర్శింపబడి జేజేలు అందుకున్నది. ఆనాటి నటులు కారణజన్ములు. మరలి అలాంటివారు జన్మిస్తారా–యని నా కళ్ళు అశ్రుజలపూరితములయ్యాయి.

## 55 వసంతాలు పూర్తి చేసుకున్న నర్తనశాల

అధర్మం మీద ధర్మం సాధించిన విజయానికి తార్కాణాలు... రామయణ, మహాభారతేతర ఇతిహాసాలు. రామాయణంలో సుందరకాండకు ఎంత ప్రశస్తి ఉందో... మహాభారతంలో విరాటపర్వానికి అంత ప్రాముఖ్యత ఉంది.

భారతంలోని విరాటపర్వం ఆధారంగా తెరకెక్కిన అద్భుత దృశ్యకావ్యం 'నర్తనశాల' ఎన్టీఆర్ బృహన్నలగా, ఎస్వీఆర్ కీచకునిగా, సావిత్రి ద్రౌపదిగా, రేలంగి ఉత్తరకుమారుడిగా జీవించిన ఈ సినిమా తెలుగు చలనచిత్రసీమలో ఒక మాస్టర్‌పీస్‌గా నిలిచింది.

బంధుమిత్రుల క్షేమ సమాచారం కోసం సుందరకాండ పారాయణం చేయడం తెలుగునాట ఒక సాంప్రదాయంగా వస్తోంది. అదేవిధంగా ఆంధ్రదేశంలో ఈనాటికీ సకాలంలో వర్షాలు పడటం కోసం, గ్రామాలలో విరాటపర్వం పఠించే



సదాచారం ఉంది. 'సుందరకాండ పారాయణం వ్యక్తి క్షేమం' అనేది పరిమిత ప్రయోజనం కోసమైతే, అందుకు భిన్నంగా విరాటపర్వంపఠనంలో సామాజిక విజయం, సామాజిక సంక్షేమం వంటివి ఇమిడి ఉంటాయి. ఈ విరాటపర్వాన్నే కథాంశంగా ఎంచుకుని సముద్రాల సీనియర్ 'నర్తనశాల'ను రచిస్తే... దానిని అంతే అద్భుత దృశ్యకావ్యంగా మలిచారు పౌరాణిక బ్రహ్మ కమలాకర కామేశ్వరరావు.

1918లోనే నటరాజ మొదలియార్ 'కీచకవధ' పేరిట విరాట పర్వ కథని మూకీ చిత్రంగా నిర్మించి, కేవలం భారతీయులకే కాకుండా, రంగూన్, కరాచీ నగర ప్రజలకు ప్రదర్శించారు. 1937లో 'విజయదశమి' పేరిట వెంకట నారాయణ అనే నిర్మాత కూడా విరాట పర్వాన్ని టాకీ చిత్రంగా తీశారు. మరల 1963లో రాజ్యం పిక్చర్స్ బ్యానర్‌పై వచ్చిన 'నర్తనశాల' అప్పటికీ ఇప్పటికీ ఎవర్‌గ్రీన్‌గా నిలిచి అర్ధశతాబ్ది ఉత్సవాలను జరుపుకుంది. దీనికి ప్రధాన కారణం సముద్రాలవారి అద్భుత రచనా పటిమ, కమలాకర కామేశ్వరరావు దర్శకత్వ ప్రతిభ, ఎన్టీఆర్, ఎస్వీఆర్, సావిత్రి, రేలంగి వంటి ఎంతోమంది నటనా చతురత, సుసర్ల దక్షిణామూర్తి సమకూర్చిన బాణీలు... ఇలా ప్రతీ విభాగం 'నర్తనశాల'ను కళాఖండంగా మలిచాయి. సలలిత రాగ సుధారస సారం మరల వినిపిస్తుందా? వినిపించదు. ●



# వెంకటేశ్వరస్వామి ముమ్మాటికీ మహావిష్ణుమూర్తే!

స్వామికి జరిగే కైంకర్యాలన్నీ నిదానంగా, శాస్త్రోక్తంగా జరిగితేనే భక్తులకు మేలు; అనవసర ఆతృత, సేవల సమయాన్ని కుదించడం మంచిదికాదు అంటున్నారు. ఆలయ ప్రధాన అర్చకులలో ఒకరైన డాక్టర్ ఏవీ రమణ దీక్షితులు. అర్చక కైంకర్యాలు సాగించే నాలుగు కుటుంబాలైన పెద్దింటి, పైడిపల్లి, తిరుపత్తమ్మ గారి, గొల్లపల్లి కుటుంబాలలో వీరిదీ ఒకటి. ఆ పరంపరా భాగ్యంతోనే 35 ఏళ్ళ నుంచి సుదీర్ఘంగా స్వామివారి సేవలో కొనసాగుతున్న వీరు బ్రహ్మోత్సవాల సందర్భంగా అందించిన వివరాలు.

తిరుమల ఉత్తరమాఢ వీధిలో మాది చిన్నమట్టి మిద్దె. 365 రోజులు చలి, మట్టివాసన ఉండేది. గుడిచుట్టూ జామతోటలు, బ్రహ్మోత్సవాలు వస్తే స్థానికులందరికీ పండుగే. మామిడితోరణాలు, అరటిమాకులు కట్టే వాళ్ళం. బంధువులు ఎక్కడెక్కడినుంచో వచ్చి పదిరోజులుండేవారు. నేను 1967-69లో ఎమ్మెస్సీ పూర్తయ్యింది. రోగాల సమయంలో 'ఊపిరితిత్తుల్లో వచ్చే మార్పులు. మందులు వాడకుండా ఆ మార్పుల్ని ఎలా సరిచేయవచ్చు' అన్న అంశంపై పరిశోధించాను. మెదడుపై కొన్ని రకాల యాంటీ అలెర్జీ డ్రగ్స్ వాడకం చోటుచేసుకునే మార్పులపై నా పత్రాలను అమెరికన్ అలెర్జీ అసోసియేషన్ ప్రచురణల్లోనూ, ఇండియన్ ఎక్స్‌పరిమెంటల్‌లోనూ కూడా ప్రచురితమయ్యాయి.

మా తల్లిదండ్రులు గొల్లపల్లి వెంకటపతి దీక్షితులు, సౌభాగ్యమ్మ. నేనొక్కడినే సంతానం. వంశపారంపర్య అర్చకుల కుటుంబంలో పుట్టాను కాబట్టి నేనూ శ్రీవారి అర్చకుడినన్న భావన నాలో బలంగా ఉండేది. 1978లో విదేశాల్లో శోధనలు చేయడానికి, ఉన్నత విద్యాభ్యాసానికి వివిధ యూనివర్శిటీల నుంచి ఆహ్వానాలు వచ్చాయి. అదే సమయంలో అర్చక అవకాశం వచ్చింది. ఒకసారి విదేశీ ప్రయాణం చేసిన తర్వాత స్వామి కైంకర్యం చేసే భాగ్యం కోల్పోతామని నాకు ఎంతో ఇష్టమైన పరిశోధనను పక్కన పెట్టాను. అయినప్పటికీ ప్రపంచ వ్యాప్తంగా వైజ్ఞానికంగా వస్తున్న మార్పుల్ని తెలుసుకుంటూంటాను. నా పిల్లలు ముగ్గురూ స్వామి కైంకర్యం లోనే ఉన్నారు.

ఆలయంలో ముక్కోటి దేవతలు, దేవతాగణాలు సర్వకాలాల్లోనూ స్వామిని సేవిస్తుంటారన్నది వాస్తవం. ఇదే మన వేంకటాచల మహత్యంలోనూ, ఆగమశాస్త్రం లోనూ చెప్పబడింది. పరివార దేవతలు, విమాన దేవతలు, ద్వారపాలకులకు దేహ లుండవు. కాబట్టి వారు అరూపకాలు. శక్తిస్వరూపాలు వారు ఆయా ద్వారాలు దాటి రారు. ఆ శక్తి ఆవరణని మనిషి మేధస్సు తట్టుకోలేదు. అందుకే బంగారు వాకిలి దాటిన తర్వాత స్వామిని ఏమి కోరుకోవాలని వచ్చామో మరచిపోయిన ఒక విధమైన తాదాత్మ్య స్థితిలోకి వెళ్ళిపోతాం.

ఆలయంలో ఉన్నది శ్రీమహావిష్ణువు అంశయైన శ్రీవేంకటేశ్వరస్వామివారే! ఎలాంటి సందేహమూలేదు. మహా విష్ణువు నిత్యారాధన కోసమే వైఖానస ఆగమం ఏర్పడింది. అన్నీ దాని ప్రకారం సాగుతున్నాయంటే, ఇంతకన్నా నిదర్శనం అక్కర్లేదు. అయితే ఉన్నతమైన ఆలోచనల్లోకి వెళితే దైవం అన్నది అరూపం. నిర్గుణం. పరమాత్మ స్త్రీలింగమనో, పుంలింగమనో అనడం సరికాదు. స్వామికి భౌతికమైన లక్షణాలు ఆపాదించకూడదు.

స్వామి కైంకర్యాల్లో పాతకాలానికి ఇప్పటికే మార్పులు అంటే... ఎప్పుడూ వెండివాకిలిలోపే భక్తుల క్యూ ఉండేది. అది దాటిందంటే ఎక్కువ గుంపు వచ్చిందను కునేవాళ్లం. ఉదయం 6 గంటలకు సుప్రభాతం, రాత్రి 9 గంటలకు ఏకాంత సేవ ముగించేవాళ్లం. అన్నీ నిదానంగానూ, మంత్రపూర్వకంగా.. ఎలా జరగాలో అలానే జరిగేవి. ఇప్పుడు అన్నింటా ఆతృత, కైంకర్యాల కాలాన్ని కుదించటానికి ప్రయత్నాలు జరగడం బాధాకరంగా ఉంది. వైఖానస ఆగమం ప్రకారం స్వామి బింబంలో ఉన్న దివ్యశక్తికి మంత్రలోపం, భక్తిలోపం లేకుండా, అన్నీ సక్రమంగా జరగాలి. అప్పుడే, బింబంలోని దివ్యశక్తి ప్రసన్నంగా ఉంటుంది. స్వామి ప్రసన్నంగా ఉన్నప్పుడు దర్శిస్తేనే, భక్తుల కోర్కెలు సిద్ధిస్తాయి. లేదంటే ప్రకృతి వైపరీత్యాలు, రాజకీయ అనిశ్చితి, పాలకులకు కీర్తినాశనం, ప్రజలకు అసౌకర్యాలు కలుగుతాయని శాస్త్రంలో చెప్పబడింది. సత్యం. కొన్ని దశాబ్దాల చరిత్ర చూసుకుంటే అందరికీ అవగతమవుతుంది.



కైంకార్యల సమయంలో గర్భాలయంలో సాక్షాత్తు స్వామి వేంచేసి ఉన్నారన్న నమ్మకం తప్పక ఉండాలి. అభిషేకం, ఆరగింపు సమయాల్లో స్వామిని బిడ్డగా భావిస్తాం. మిగిలిన సమయాల్లో జగత్ప్రభువుగా, పురుషోత్తమునిగా భావిస్తాం. ప్రాతఃవేళల్లో బాల్యం, మధ్యాహ్నం యవ్వనం, సాయంత్రం, రాత్రి వేళల్లో వార్థక్య రూపంలో స్వామి గోచరిస్తారు. ప్రాతఃకాలంలో దర్శిస్తే విద్య, జ్ఞానం, మధ్యాహ్న సమయంలో పుష్టి, సౌఖ్యం; సాయంకాలం, రాత్రి వేళల్లో దర్శిస్తే దివ్యజ్ఞానం, మోక్షసిద్ధి ప్రసాదిస్తారు. కలియుగంలో అవతరించిన మహావిష్ణువు ఆయనే!

**తిరుమల వేంకటేశ్వరస్వామి ముమ్మాటికీ శ్రీమహావిష్ణువే అంటారు వేంకటరమణ దీక్షితులు!**

వేంకటరమణ దీక్షితులు తిరుమల శ్రీవారిని సేవించే ప్రధాన అర్చకులు. ఆయనకు గర్భగుడిలోకి ప్రవేశించే అర్హత ఉన్నది. పలు దశాబ్దాలుగా ఆయన వేంకటేశ్వరస్వామి సేవ చేస్తూనే ఉన్నారు.

ఆయన ఎం.ఎ. పట్టాదారుడూ, సైన్సులో ఎంతో పరిశోధన చేసిన వాడయ్యుండీ గూడా తిరుమల శ్రీవారి అర్చకత్వాన్ని విడిచిపెట్టలేదు. ఆయనకున్న విజ్ఞానానికి విదేశాలకు వెడితే లక్షలూ, కోట్లూ సంపాదించేవారు. ఆ లక్షలూ, కోట్లూ శ్రీవారి సేవకు సమం కావని, ఎన్ని అవకాశాలు వచ్చినా వెళ్ళలేదు.

దొరకునా ఇటువంటి సేవ అనుకుంటూ శ్రీవారి సేవచేస్తూ, తిరుమలలోని పెంకుటింట్లో ఉండిపోయారు.

ఆయన కళ్ళలో ఒక రకమైన తేజం ఉన్నది. విష్ణుమూర్తి వలెనే మీనలోచనుడు. అహరహమూ సేవచేసే దీక్షితునికి వెంకటరమణునికి తెలియని విశేషాలేవి ఉంటాయ్! తిరుమల శ్రీవారు శ్రీమహావిష్ణువు అన్నది గుర్తులతో చెప్పారు


శ్రీవారి అర్చావతారంలోనే శంఖు, చక్ర, గదలతో బాటు అభయహస్తం ఉన్నది. అలాటి దివ్యహస్తం ఒక విష్ణుమూర్తికే ఉంటుంది. అందుకే ఆయన్ను అభయప్రదాత అన్నారు. ఆయన కోరిన కోరికలు తీర్చేవాడు.

శ్రీవారి వక్షంలో మహాలక్ష్మి ఉన్నది. ఆ లక్ష్మి ఉండడం వల్లనే ఆయన అందరికీ ఆరోగ్యసౌభాగ్యంతోపాటు సిరి సౌభాగ్యాలొసగుతున్నాడు. శ్రీమన్నారాయణా! లక్ష్మీశ్రీమన్నారాయణా ఎన్నో యుగాలుగా నీ భక్తుల కొసగుతున్న ఆరోగ్య సౌభాగ్యాలను కొనసాగిస్తుండవయా. రమణదీక్షితులన్నట్లు నీవు శ్రీమన్నారాయణుడవైన శ్రీ మహావిష్ణువయా!

(సాక్షి సౌజన్యంతో)

# అంతర్యామీ అలసితీ-నని అన్నమయ్య ఆనాడే అన్నాడు!

## అలసి ఊరుకున్నాడా? అలసిసొలసి ఏడుకొండలూ పాదచారిగా అధిరోహించాడు!!



ఎత్తు పల్లాలు! రాళ్లూ రప్పలూ అధిరోహించి ఏడుకొండలపై వెలసి వున్న వేంకటనాథుని దర్శించుకున్నాడు.

మార్గమధ్యన స్వామిని అంతర్యామీ అలసితినని విజ్ఞాపన చేసుకున్నాడు. ఆ సంకీర్తానా విజ్ఞాపనలోనే అలసిసొలసితి అన్నాడు. అనేక వేల సంకీర్తనలతో తన విజ్ఞాపనలను తెలియచేసుకున్నారు. అవన్నీ తాళపత్రాల రూపములో తిరుమల ఆలయంలోని అన్నమయ్య భాండాగారంలో నిక్షిప్తపరచబడ్డాయ్. వాటి తలుపులను ఎవరూ తెరువలేదు. తాళపత్ర పరిశోధనా కర్త వేటూరి ప్రభాకరశాస్త్రిగారు ఆ భాండాగార గోళాన్ని తెరిపించి తాళ పత్రాలలోని అన్నమయ్య సాహిత్యాన్ని వెలికి తీసారు.

ఆనాటి తెలుగు లిపిలో భాషా శైలి విచిత్రమైనది. అసలు సిసలు తెలుగు సిరులు అన్నమయ్య కీర్తనల్లో విశదమవుతాయ్. అపార పారావాహికగా, హరిద్వార్ క్షేత్రంలోని గంగా ప్రవాహికంగా అల్లన మెల్లన ప్రశాంత పాలవాహికగా ద్యోత్యమైనట్లు ద్యోత్యమవుతాయ్. పడికెట్ల పైకి రాకుండా, ఆ ప్రవాహం ఎంతటి శాంత ప్రశాంతంగా ఉంటుందో అలా అలల సవ్వడి సువడిలతో అంత మధురంగానూ ఉండే అన్నమయ్య ఆర్తనా సంకీర్తమును వెలికి తీసిన వేటూరి ప్రభాకరశాస్త్రిగారికీ వారి శిష్య బృందానికి తొలి వందనాన్ని సమర్పిస్తూ ప్రభాకరా మీరు అన్నమయ్య సంకీర్తనలను వెలికితీయడంతో అలసిసొలసితిరో ఈనాటి భక్తజన బాహుళ్యం తెలుసుకోవాలని మీ పేరును పునఃపునః స్మరిస్తున్నాను.

కృతినీవు... ద్యుతి నీవు... గతి నీవు... అని వేవేల మొక్కినా ఆ ప్రార్ధనకు పాలకులు కరగలేదు. కోనేటి రాయుడు కూడా కొండదిగి కోర్కెలు తీర్చలేదు. పదకవితా పితామహుడి వారసుల కన్నీటి కథ ఎన్నిసార్లు రాసినా వారికి మంచిరోజులు రావడం లేదు. అన్నమాచార్యుల స్వగ్రామం కడపజిల్లా రాజంపేట దగ్గర్లోని తాళ్ళపాక. అయితే ఇప్పుడు తాళ్ళపాక వంశీయుల పేరిట ఊరు తప్ప.. ఆ వంశీయులు ఒక్కరు కూడా గ్రామంలో లేరు. ఆ వంశజులకు ఆ ఊళ్లో ఒక్క పూరిపాక కూడా లేదు. కేవలం పాడుబడిన ఇంటి పునాదుల వద్ద అన్నమయ్య విగ్రహం మాత్రం దర్శనమిస్తోంది. ఆ వంశీయుల్లో ఒక్కరూ ఆ గ్రామంలో లేక పోయినా తాళ్ళపాక అన్నమాచార్యుల నామధేయంతో నిత్య పారాయణం జరుగుతోంది. తాళ్ళపాకలో ఎటువంటి జీవనభృతి లేకపోవడంతో ఆ వంశానికి చెందిన 11వ తరం వారంతా తిరుమలకు వెళ్ళిపోయారు. తిరుమలలోని శ్రీవారి ఆలయానికి పక్కనే- ఉత్తర మాఢవీధిలో 12/160 పేరుతో వారికి గతంలో ఓ ఇల్లుండగా, మాఢవీధుల ఆధునికీకరణలో ఆ ఇంటిని కూడా తొలగించేశారు. ఆ ఇంటికి అన్నమాచార్య నిలయం అని పేరు కూడా పెట్టి, విగ్రహం పెట్టి ఆ కుటుంబీకులు ఉండేవారు. వారి విజ్ఞాపనలను టీటీడీ వినలేదు. కేవలం 80 వేల రూపాయల నష్టపరిహారం ఇచ్చి ఊరుకుంది. 11వ తరానికి చెందిన ఈ కుటుంబీకులు హరినారాయణాచార్యులు, సత్యనారాయణాచార్యులు ప్రస్తుతం తిరుమలలో ఉంటూ శ్రీవారి మేలుకొల్పు, ఏకాంతసేవలు నిర్వహిస్తున్నారు. ఆ వంశానికి చెందిన మీనా, సులోచనలు కూడా తిరుమలలో ఉన్నారు. అన్నమయ్య వారసుల్లో సత్యనారాయణాచార్యుల కుమార్తె అన్నమాచార్య ప్రాజెక్టులో గాయనిగా ఉన్నారు. రాఘవాచార్యులు న్యాయవాదిగా హైదరాబాద్‌లో ఉన్నారు.

### రాగాల ఇంటిలో మూగవేదనా?

అన్నమయ్య వారసుల్లో 11వ తరానికి చెందిన కృష్ణమాచార్యులకు ఆరుగురు పిల్లలు. పలుకు తేనెల అన్నమయ్య వంశీయులైన ఆరుగురు మూగవారుగా జన్మించడం విధి విచిత్రం. వీరిలో ఇద్దరు చనిపోయారు. ఉన్న నలుగురులో కృష్ణమా చార్యులు, బాలాజీ, రామకృష్ణ, బాల శశిరేఖ మూగవారు. రాధాకృష్ణ వాటర్ వర్క్సులో ఫిట్టర్‌గా తిరుపతిలో పనిచేస్తుండగా, బాలాజీకి ఏ పనీ లేదు. బాల శశిరేఖ అన్నపై ఆధారపడి జీవనం సాగిస్తోంది. వీరు తిరుచానూరులో ఉన్నారు. అన్నమయ్య వల్లే మా ఊరికి (తాళ్ళపాక) పేరొచ్చింది. కానీ అన్నమయ్యకు స్మృతి చిహ్నం లేదు... వంశీయులకు తాళ్ళపాకలో ఇల్లు లేనందున ఆ వంశీయుల్లో ఎవ్వరూ రావడం లేదు. ఇది మమ్మల్ని ఎంతగానో బాధిస్తోంది. వారి కోసం ఒక కాలనీలాంటి పది ఇళ్ళను ఏర్పాటు చేస్తే వారు ఇక్కడికి వస్తారు. ప్రభుత్వం లేదా టీటీడీ ఈ విషయమై శ్రద్ధ చూపి వారి స్వగ్రామంలో వారికి ప్రత్యేక కాలనీ ఏర్పాటు చేయాలి.

– యోగీశ్వర్‌రెడ్డి, మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మన్, తాళ్ళపాక



# తెలుగు పద్యం పండితుల కొరకేనా- పద్యం పామరుల కర్థం కావాలి కదా!

తెలుగు పద్యం బాగా చదువుకున్నవారికీ, పండితులకూ, గురువర్యులకూ తక్క ఇతరులకు అర్థం కాదనే అపప్రద ఉన్నది. సులభగ్రాహ్యమైన, సరళపదజాలంతో, సుగుణదీప్తికమౌ నీతిశతక పద్యాలున్నప్పటికినీ – ఈ అపప్రద ఎందుకో తొలగ లేదు. అలాటివారిలో వేమన, సుమతి, కుమార కృష్ణ శతకాల జోలికి పోయిన వారెవరూ లేరు. తిరుపతి వేంకట కవుల 'పాండవోద్యోగ విజయాలు' (కురుక్షేత్రం) నాటకం పద్యప్రభావం కోసమే పుట్టింది. నేటికీ జనం ఆ పద్యాల కోసమే ఆ నాటకాన్ని చూస్తున్నారు, వేసేవారు వేస్తున్నారు. అయితే నాటకంలో ఉన్న 300 పద్యాలు పాడి ఆ నాటకాన్ని ప్రదర్శించేవారు లేరు, ఓపిక చేసుకుని అన్ని పద్యాలు వింటూ నాటకాన్ని చూచేవారు అంతకన్నా లేరు.

**పామర భాషలో కూడా పద్యాలున్నాయ్!**

ఈమధ్య ప్రాచీన కవుల పద్యాలను వెదుకుతూంటే పామరులకు అర్థమయ్యే ఆ భాషలోనే పద్యం వ్రాసిన ఓ కవి పద్యం కనిపించింది!

**గుడగుడనీరు తాగుతది**
**గుప్పున ఊత్తది, దాని తోకలో**
**ముడుసులు గూకుతారు బవుమంతది**
**బేగి లగెత్తుతాది బల్దుడుకున లాగుతాది.**

– అంటూ ఆ కవిగారు వ్రాసిన పద్యం ఒకరి నోట విన్నాను. ఇంతకీ ఏఁవిటా పద్యభావం, దేనిగురించి వ్రాసా రయ్యా అంటే – ఆనాడు కొత్తగా ఇనుప పట్టాలమీద కొచ్చిన పొగరైలు బండి గురించీ, శుద్ధ గ్రామ్యంలో పామరులైన గ్రామీణులనుద్దేశించి వ్రాసిన పద్యమిది.

ఆనాడు గ్రామజనం 'కొల్లాయి గట్టితేనేఁమీ, మాగాంధీ మాలడై తిరిగితేనేమీ, నాలుగు పలకలా పిలక నాట్యమాడే పిలక' అనే గాంధీ తాతగారి పాట తరువాత, రైలుబండిపై వచ్చిన ఈ పద్యాన్ని హృద్యమంగా పాడుకొనేవారట. చాలారోజులకు గానీ నాకీ పద్యం వ్రాసిన కవిగారి పేరు తెలియలేదు.

**ఇంటిసుట్టు వలనేత్తరు, సూత్తరు**
**వంక దణ్ణముల్ పెడతరు, మేలు సే**
**స్తమని పెగ్గెల బల్కుతరు పనైన ఎంబడి**
**తిరిగైన సూడరిసుమంటి ప్రబుద్ధులు**
**రాజ్యమేలితే కుడిసికు కుండసిస్త**
**మొగుండ్లయి సూస్తనె గొంతు గోయరా**

– ఇలా ఆయన రాయలసీమ మాండలికంలో పద్యాలు చెప్పేవారట. జనం ఇరగబడి సూసేవోరట అన్నాడాయన. ఆయన 'వినోదావధానం' అనే విచిత్రవధానాన్ని పల్లె పల్లెనా గ్రామ గ్రామాన్ని చేసేవారట. ఇప్పటి అవధానాల్లా ఆ అవధానానికి పృచ్ఛకులు అంటూ ఉండేవారు కారట. ఎదురు శ్రోతలుగా కూర్చున్నవారే నోటిమాటగా, చీటీలో వ్రాసియిచ్చి సమస్యలు చెప్పేవారట. ఆయన పామరమాండలీకంలోనే ఆశువుగా పద్యములు కూర్చి చెప్పేవారట.

ఇంతకీ ఆ కవిగారి పేరేఁవిటయ్యా అని అడిగితే – నేనూ ఓ పత్రికలో చదివిన గుర్తండీ, ఆ కవిగారి పేరు 'మద్దులపల్లి వేంకట సుబ్రహ్మణ్య శాస్త్రి' గారటండీ అన్నారు. తరువాత నేనే కొన్ని వివరాలు సేకరించాను.

ఆయన 20వ శతాబ్ధి ఆరంభపు కవియనీ, నెల్లూరులో పుట్టి, నంద్యాలలో కాలం గడిపారనీ, 74 సం॥ముల పాటు జీవించారనీ విషయ సేకరణ చేశాను. మహా పండితుడైనప్పటికినీ, సామాన్యుణ్ణి దృష్టిలో పెట్టుకుని వారికి అవగాహన మయ్యేట్టు కవితలల్లేవారని, మానవత మూర్తీభవించిన మహా మనిషియని విన్నాను. బడుగువర్గాల వారిపై వారికి వాత్సల్యం అధికం. వారిలో మాతృభాషా ఉత్సుకత కల్పించాలని చేసిన అనన్య కృషే ఆయన రచనలు.

ఆంధ్ర వచన భారతం, చతుర్దశమనుచరిత్ర, మానవుడు, గోసేవ, బ్రహ్మస్వామి జీవితం – ఇటువంటి గ్రంథాలే వారి రచనలు. అధ్యాపక వృత్తిని చేస్తూ, పిల్లల దృష్టిని తెలుగుపై నిలుపుతూ, ఇంట్లో ఉన్నప్పుడు అతిథిలతో సాహితీ చర్చలు జరిపేవారట. రోజుకు ఒక్క అతిథికైనా ఇంట భోజనం పెట్ట కుండా ఆయన భుజించేవారు కాదని చెబుతారు. ఆ బడి పంతులు ఉద్యోగంలోనే అనాథల్ని సహితమూ ఆదరించేవారనీ, అప్పుడప్పుడు అడిగినప్పుడు వారికి ద్రవ్యం యిస్తుండేవారట. 'మహిషశతకం' అనే వ్యంగాత్యత్మక శతకాన్ని రచించారు. రాజకీయ నాయకులపై వ్యంగ్యాస్త్రములు సంధించారు.

ఆయన వ్రాసిన సత్యనారాయణ మహాత్మ్యం గ్రంథాన్ని ఆంధ్ర విశ్వవిద్యాలయం వారు 1934 సం॥ములో పాఠ్యాంశంగా చేశారని కూడా తెలుస్తూంది.

సీతారామ కళ్యాణం ఇతివృత్తంగా చేసుకుని 'పెండ్లి రాయబారం' అనే పుస్తకాన్ని తేటగీతుల్లో వ్రాస్తూ 'సకుల సద్గుణోపేత మా జనకజాత' యంటూ తన ఇరవైయేడేండ్ల వయసులోనే హృద్యమైన గ్రంథం వ్రాశారు, ఆ వయసులోనే కాశీ, రామేశ్వర యాత్రలను చేశారు. 1941 సం॥ములో తెలుగునాట, 1943 సం॥ములో బెంగాల్ నాట తీవ్ర కరువు పరిస్థితులు నెలకొనడం, ఆ ఇతివృత్తంలో ఆయన 'అమృత సందేశం' కావ్యం వ్రాయడమూ జరిగింది. సంస్కృతాంధ్ర భాషల్లో అత్యున్నతమైన పాండిత్యం ఉండీ, పామర జనాభిమానం కోసం, మాతృభాషాభిమానంతో, మాతృసేవాదీక్షతో పామర సాహిత్యాన్ని కొనసాగించిన కవి సుబ్రహ్మణ్యశాస్త్రికి జేజేలు! ●


SRI RAJARAJESWARI JEWELLERY

The Oldest Jewellery Shop in Pondy Bazaar

81, Pondy Bazar, T. Nagar, Chennai - 600 017.
Phones : 28152387, 28154653

*The Purest Treasurer Mortal Times Afford is Spotless Reputation*

*Compliments from*
Sri Krishna Bhat

*When you come to Holy Pilgrimage Centre Tirupati & Tirumala*

WOOD SIDE ANNEXE
Opp. to Govindarajulu Temple, 20. E.car Street, Tirupathi.

WOODSIDE
HOTEL WOODSIDE
E.Car Street, Tirupathi. Ph : 2284464

# పరశురాముని అవతార పరమార్థం!



దశావతారముల్లో పరశురామ అవతారం ఆరోవది (6). సనాతన భారతీయ సంఖ్యాజ్యోతిర్ శాస్త్రాల్లో ఈ ఆరు సంఖ్యకు వ్యాధి, అప్పులు, ఋణము, శత్రువులు మొదలైన భావాలను సూచించే అంశాలను విబుధులు ఏర్పాటు చేశారు. జ్యోతిర్ శాస్త్రమును అనుసరించి చూచినట్లయితే, లగ్నం నుంచి నాల్గవ ఇల్లు (స్థానము, రాశి, భావము) తల్లికి చెందుతుంది. ఇటువంటి నాల్గో గృహమైన మాతృస్థానానికి పైన చెప్పిన ఆరోవ స్థానము మూడోవది(4-5-6=3) అవుతుంది. ఈ మూడుకే శౌర్యం అని, విక్రమం అనీ, ధైర్యమనీ పేర్లు వున్నాయి. సరిగ్గా ఇదే ఆరోవ స్థానానికి అపసవ్య దిశలో చూచితే మాతృస్థానం లాభంలో పడుతుంది. అంటే జాతకునికి తల్లి వల్ల లాభం, తల్లి వలన సుఖం వుండాలన్న మాట. సరిగ్గా పరశురామని విషయంలో ఇదే జరిగింది మరి. మాతృ స్థానానికి విక్రమమైన ఆరో ఇల్లు వలన తండ్రి అడగ్గానే వెనకాముందులు ఆలోచించక ఒక్క వేటుతో కన్న తల్లి శిరఃస్సును మొండెం నుంచి వేరు చేశాడు. ఈ పని చేయడానికి ధైర్యం, విక్రమం, శౌర్యం అనే మూడు అంశాలు ప్రధానమైనవి.

ఇక రెండోవ అంశానికి వచ్చినట్లుయితే! తల్లి సుఖం పొందాలి కనుక, ఆ తండ్రినే మెప్పించి, తిరిగి ఆమెను బ్రతికించు కున్నాడు. మన పరశురాముడులో 'పరశువు' అంటే గొడ్డలి. ఇది బ్రహ్మ దేవుని యొక్క ఆయుధం. అంటే ఈ ఆయుధంలో యే ఆయుధానికి లేని ప్రత్యేకతవుంది. ఇది చంపేటపుడు చంపు తుంది, అలా చనిపోయిన వార్ని బ్రతికిస్తుంది. పరశు రాముని తల్లి - సోదరులు ఈ విధంగానే పునర్జీవితులు (తిరిగి బ్రతకడం) అయ్యారు.

పరశురాముని అవతార పరమార్థమే ఒక గొప్ప వేదాంత, భక్తి, మోక్షపరమైన రహస్యం. ఆ రహస్యంలోదాగిన పరమార్థము లను వివరించే దశలో చిన్ని వ్యాసం:

దశావతారముల్లో పరమాత్మ స్వరూపంగా కీర్తించబడిన పరశురాముడు ఒక సాధారణమైన మానవుని వలె బలహీనతకు లోనై ఇంత హింసకు ఎందుకు పాల్పడినాడు - అన్న సందేహం మనలో చాలామందిని వేధిస్తూనే వుంటుంది. మానవుడిలోని చేష్టా - విచేష్టా - రశ్ములు అనేవి భగవన్మాయా విశేషాలు. ఆయను సాధారణ మనుషులమైన మనం అర్థం చేసుకోలేం కనుకనే పెద్దలు ఈ కొరుకూడా పడని అంశాలను కథా రూపంలోకి మార్చి పురాణాల రూపంలో మనకు అందించారు.

పరశురామావతారంలో, అతడి తండ్రి జమదగ్ని - తల్లి రేణుక - కార్తవీర్యార్జునుడు - రాజులు అనే నల్గురు ప్రధాన పాత్రను పోషించారు. నిరుక్తం ఈ నల్గురినీ చతుర్విధ పురుషార్థాలకు ప్రతీకలుగా పేర్కొన్నది. ఇందులో జమదగ్ని 'ధర్మానికి', భార్య అయిన రేణుక 'కామా నికి' కార్తవీర్యుడు 'అర్థానికి', రాజులు 'మోక్షానికి' ప్రతీకలుగా చెప్పబడ్డారు. ఇపుడు ఈ నల్గురిలో దాగిన వేదాంత రహస్యాలేమిటో పరిశీలించండి!

జమదగ్ని అనే పదంలో 'జ' అనగా జన్మను (పుట్టుకను) కల్గివుండేది అనీ... 'మద్' లేక 'మత్' ధాతువుకి కల్గివుండేది లేక కల్సివుండేదని అర్థం. పుట్టుక కల్గినది జీవి. ఈ జీవితో కల్సివుండేది ఎవరు? అంటే పరమాత్మయే! అన్న సమాధానం లభిస్తుంది. ఇక 'అగ్ని' అనే పదమునకు మూలము, శిఖరము అనే అర్థాలున్నాయి. ఈ మూలమునకే 'ఆది' అని, శిఖరమునకు అంత్యమనే సమానార్థములు ఇవ్వబడినాయి. ఇపుడు 'జమదగ్ని' అనే పేరును పై అంశాలను ఆధారంగా తీసుకొని విశ్లేషించినట్లు యితే:

"జీవాత్మతో కలిసి వుండే పరమాత్మ , ఆద్యంతముల్లో తానై వుండి భావిస్తున్న వాడే" జమదగ్ని అని మనకు అర్థం అవుతుంది. దీనినే మన మామూలు వాడుక మాటల్లో చెప్పాలంటే చేసేది/చేయించేది, చూపేది/చూపించేది పరమాత్మయే!నని అర్థం చెప్పుకోవాల్సివుంది. జీవాత్మలోని పరమాత్ముని యొక్క ఆద్యంతాలను తెల్సుకోవడమే మనిషి విధి అని జమదగ్ని నామం/పాత్ర ద్వారా మనకు బోధించారు పెద్దలు.

ఇక జమదగ్ని భార్యయైన 'రేణుక' నేటి మన ఆధునిక మాలిక్యులర్/అణు భౌతిక శాస్త్రములకు ప్రధానమైన ఆధారంగా చూపారు పండితులు. అదెలాగా చూద్దాం. (MOLE CULAR / ATOMIC PHYSICS) 'రే' అనగా విశ్వమని/ప్రకృతి అనే రెండు అర్థాలున్నాయి. 'ణుకము' అనగా ధాతునిర్మితమైనది లేక ధాతువుల సంయోగ, వియోగాలలో ఏర్పడునది అని నిఘంటువు అర్థం వుంది. అంటే ఈ ప్రకృతి ధాతురూపంలో వుండే అణు - రేణువుల సంయోగ - వియోగాలతో ఏర్పడుతున్నదని 'రేణుక' పావుమనకు వివరిస్తుంది. ఈ కారణంగానే కణాద మహర్షి ప్రతిపాదతమైన (శక్తి నశించదు. ఇది ఒక రూపంలో నుంచి వేరే రూపంలోనికి మారుతుందనేది ఈ సూత్రంలోని ప్రధానాం శం)ను అనుసరించే కుమారుడైన పరశురాముని చేత నరికి వేయబడిన రేణుక తిరిగి అదే కుమారుని యొక్క నిశితమైన బుద్ధి కుశలతవల్ల పునర్జీవుతురాలైంది. తల్లి వధ/పునర్జీవీతురాల్ని చేసే ఈ ఘట్టంలో పరమాత్మమైన పరశురాముడు ఒక గొప్ప ఆధ్యాత్మిక సత్యాన్ని సాధకులకు ఆవిష్కరించాడు. ఏమిటా సత్యం?

రేణుక ప్రకృతికి ప్రతిరూపం అని చెప్పుకున్నాం. ఇటువంటి ప్రకృతిని సంహరించడం వల్ల ముక్తి కాంతను చేరలేమని, దీనిని అంతర్గతంగా బంధించి (యోగ/ ప్రాణాయామక్రియల చేత) పరమాత్మునిలో విలీనం చేసినపుడు మాత్రమే




# సాహిత్యంలో సరసగుణ పద్యాలు

1. కవి చక్రవర్తి జాషువా నవ్వులపై చెప్పిన పద్యం :

**ఉ॥ నవ్వవు జంతువులే, నరుడు నవ్వున్ నవ్వులు చిత్త వృత్తికిన్**
**దివ్వెలు, కొన్ని నవ్వులెటు తేలవు, కొన్ని విషప్రయుక్తముల్**
**పువ్వుల వోలె ప్రేమ రసమున్, వెలిగ్రక్కు విశుద్ధమైన లే**
**నవ్వులు సర్వ దుఃఖ దమనంబులు, వ్యాధులకున్ మహౌషధుల్!**

2. హరికథా పితామహుడు ఆదిభట్ల నారాయణదాసు గారు ఆంగ్ల పదాల మిశ్రమంగా ఓ పద్యం చెప్పారిలా!

**ఉ॥ హెడ్డున మూను స్కిన్నుపయినెంతయు డస్టునే, ఫైరు నేత్రమున్**
**సైడున గ్రేటు బుల్లు, బహుచక్కని గాంజెస్ హైరు లోపలన్**
**వాడికి హోపేయంచు నల పార్వతి మౌంటెన్ డాటరుండ, ఐ**
**ష్డు డివోటు దండములు సోకగ ప్రేయరు సేతు నెప్పుడున్**

శిరముపై శశాంకుడు, శరీరంపై బూడిద, నిప్పుకణంలాటి నేత్రం, ప్రక్కన ఎద్దు, శిరోజముల్లో గంగ, హిమవంతుని కుమార్తెయైన పార్వతి అర్ధ భాగముగా యున్న పరమశివుణ్ణి నేను భక్తిభావంతో నమస్కరిస్తూ, ఎల్ల సమయము లందునూ ప్రార్థన చేస్తానన్నదీ పద్యభావం.

**తెలుగు పద్యం :**

3. శ్రోత్రియ బ్రాహ్మణులను గూర్చి సోమయాజులుగారనే రచయిత కలం నుంచీ జాలువారిందిలా!

**శా॥ అస్సే, చూస్తివషే, వొసే చెముడషే! ఆష్ణాగషే యేమిష?**
**విస్సా వజలవారి బుట్టినష ఆ విస్సాయి కిస్సారుషే!**
**విస్సండెంతటివాడె? యేండ్లు పది షే ! విన్నావషే! యెంత వర్చస్సే**
**యందురు శ్రోత్రియోత్తమ పదస్త్రీలాంధ్ర దేశమ్మునన్.**

– ఇప్పుడంత బట్టిపట్టి మాట్లాడే బ్రాహ్మణ కాంతలు తెలుగుదేశంలో లేరు కానండీ, తమిళ దేశంలో అయ్యంగార్లనే వైష్ణవులిండ్లలో అక్కడక్కడా కాన వస్తున్నారు.

4. ఆరోజుల్లో వేశ్యలు కూడా కవితలు చెప్పేవారు:

**చ. చతురులలోన నీవు కడు జాణవటంచును నెంచి కౌగలిం**
**చితి నిటుమారు మోమిడగ చెల్లు నెయో రసికాగ్రణ్య? ఆ**
**అద్భుతమగునట్టి బంగరపు బొంగరు పుంగవ బోలు నీ కుచ**
**ద్వితయము తొమ్మునాటి అల వీపున చూసె నటంచు చూచితిన్**

– కూచిమంచి తిమ్మన కవిగారినొక వేశ్య కౌగలించుకునెనదట.

*('ఆంధ్రభూమి' సౌజన్యం)*

We Provide your comfortable Stay and Tasty Food Hospitality

Bhimas Deluxe Hotel
(PROPRIETORS BHIMAS HOTELS LIMITED)
34-38, G.Car Street (Near Railway Station),
TIRUPATI - 517 501 (A.P.)
Phone : 0877-2225521, 6669199, Fax : 2225471
Website : www.bhimasdeluxehotels.com
E-mail : bhimasdeluxe@rediffmail.com

ప్రకృతిని, ఈ ప్రకృతికి ప్రధానమైన కామమును (కోరికలు) జయించగలమని. ఈ రేణుకా సంహారోదంతం మనకు చెబుతున్నది.

కార్తవీర్యార్జునుడు అనే పదానికి భౌతికంగా మంచి నడవడిక/ ఋజువర్తనం కలవాడని, ఆధ్యాత్మికంగా పూర్వజన్మలలోని పుణ్య ఫలాల కారణంగా ప్రస్తుత జీవితంలో పరమాత్మను అన్వేషించే వాడని అర్థం. ఈ కార్తునికి 1000 చేతులు. అంటే ఇతడు అనేక రకాలైన ద్వందాలలో (చీకటి – వెలుతురు/ సుఖం – దుఃఖం/ లాభం – నష్టం అనే వాటిని ద్వందాలు అంటారు.) కూడిన వాడని, ద్వందములతో పరమాత్మను అన్వేషించేవాడు ఎన్నటికి ఆయన్ను తెలుసుకోలేడని అర్థం చెప్పింది నిరుక్త నిఘం టువు. ఈ కార్తుడు జమదగ్ని వద్దనున్న కోరిన కోరికలు ఇచ్చే ధేనువు రూపంలో వున్న కామం పైన మోజు పడ్డాడు. ఇంతకు పూర్వమే కార్తుడు 'అర్థ'రూపమైన పురుషార్థమునకు ప్రతీకగా మనం తెలుసుకున్నాం. ఇక్కడ అర్థం అంటే సంపద అని అర్థం. తాను స్వయంగా సంపదకు ప్రతి రూపంగా వుండి కూడా, తిరిగి ధేనువునే కామ సంపదను సొంత చేసి కోడానికి ప్రయ త్నించి చివరకు పరశురాముని చేతిలో హతుడైనాడు. (చంప బడ్డాడు) అంటే ధనం వెంట పరిగెత్తేవాడే తొందరగా ప్రాణాలను కోల్పోతాడని, వున్నదనిలో తృప్తి చెందితేనే ప్రాణాలకు రక్ష అనే వాస్తవ సూత్రాన్ని ఈ క్తార్యవీర్యుని పాత్ర ద్వారా మనకి బోధిం చారు మన పెద్దలు.

అసలు కార్త్యవీర్యుడంతటి మహ చక్రవర్తి, కేవలం ఒక మహర్షి వద్దనున్న సాధారణమైన గోవును ఎందుకు దొంగిలించవలసి వచ్చింది?

ఉపాసకులు పరమాత్మను గురించి ధ్యానించే కాలంలో తద్ ఉపాసనాదైవం వార్ని తన వద్దకు చేరకుండా వుండేందుకు కొన్ని ప్రలోభాలను చూపుతుంది. వీటినే అణియాది సిద్ధులంటారు. ఇలాంటి సిద్ధుల్లో ఒకటైన 'ప్రాకామ్యం' అనే శక్తి ద్వారా జమదగ్నికి ఈ ధేనువు లభించింది. చాలా మంది సాధకులు ఇటువంటి సిద్ధులు లభించగానే అహంకారం/గర్వం పెరిగి ఉపాసనను ఆ లక్ష్యముగా చేస్తుంటారు. సరిగ్గా ఉపాసనా దైవానికి కావల్సింది కూడా ఇదే! అయితే ఇక్కడ మన జమదగ్ని మహర్షి కావడం చేత, ఈ శక్తిని కేవలం అతిథులకు మర్యాద చేసే ఒక వస్తువుగా మాత్రమే వినియోగించి తన ఉపాసనలను ఎటువంటి ఆటంకం లేకుండా నిరాఘాటంగా నిర్వర్తించాడు. ధేనువును దొంగిలించడం అనే ప్రయత్నం ద్వారా కార్తవీర్యుడు తనకు తెలియకుండానే జమదగ్ని నుంచి 'కామం' రూపంలోవున్న (కోరిక) ధేనువును తొలగించాడు అనడంలో! కామం అనే అంతఃశత్రువును తొలగించి దూరం చేశాడని మనం తెలుసుకోవాలి.

పర+ఈర్+రామ వెరశి పరశురాముడు అయ్యాడు. అంటే ఆధ్యాత్మికమైన అర్థంలో పరమోన్నతమైన ఆనందాన్ని పొందే ఆనందోబ్రహ్మ అని, ఆనందరూపంలో వున్న పర బ్రహ్మఃమని చెబుతుంటారు విబుధులు.

మానవ దేహంలో 1. రసి (చీము – PUS) 2. రక్తము 3. మాంసము 4. క్రొవ్వు 5. ఎముకలు 6. మజ్జా 7. శుక్లము (వీర్యం – SPERM) అనే సప్త(ఏడు – 7) ధాతువులున్నాయి. అదే విధంగా సత్వ – రజ – తమోగుణాలనే మూడు (త్రిగుణ ములు) ప్రకృతులున్నాయి. ఈ మూడు గుణాలనూ, సప్త ధాతువులచేత హెచ్చించినట్లుయితే 21 వస్తుంది (3×7=21). ఈ 21 ని దేహ ప్రకృతులు అంటారు. పరశురాముడు క్షత్రియు లపై 21 సార్లు దండ యాత్ర చేశాడని చెప్పడంలో దాగినటువంటి ఆధ్యాత్మిక రహస్యం ఇదే! రాజులకు ఈ దేహ ప్రకృతుల ప్రభావం ఎక్కువగా వుంటుంది. ఈ కారణంగానే కార్తవీర్యుని సంతానం, తమ తండ్రిని పరశురాముడు సంహరించాడని తెలియగానే, పరశురాముడు ఆశ్రమములో లేని సమయంలో వచ్చి జమదగ్నిని సంహరించారు. ఈ సంగతిని తెలుసుకున్న పరశురాముడు మొత్తం రాజలోకం పైన 21 సార్లు దండెత్తి వారిలోని వాసనా ప్రకృతుల్ని నాశనం చేశి, వారిని ఉద్ధరించాడే తప్పించి, వార్ని చంపి హింసకు పాల్పడినాడని చెప్పడం ధర్మం కాదు.

ఈ కథలు కోరికా రూపమైన ధేనువులకు పోషించడం వల్ల జమదగ్ని గంధర్వుల జల క్రీడతో కామ భావనలకులోనైన రేణుక (జమదగ్ని భార్య) ధేనువును పొందాలని అర్థం కోసం పోరాడిన కార్త్యవీర్యుడు... విషయపరమైన మూలంపటముల్లో చిక్కు కోని ముక్తి కాంతను పొందలేక విముక్తి కొంత (మృత్యువు) కు దాస్యం చేయగా, పై ముగ్గురిలోని లోపాలను గమనించి వాటిని దగ్గర చేరనివ్వక పరశురాముడు ఆనందోబ్రహ్మ స్వరూపాన్ని పొంది తరించాడు. ఇదే పరశురామావతారంలోని దాగిన ఆధ్యాత్మిక. మోక్ష – వేదాంత పరమైన పరమార్థసారం.

**– చల్లా జయదేవానంద శాస్త్రి**

# భారతీయ సాంప్రదాయంలో తిథానుసారమైన షోడశ పర్వదినములు!!

సంస్కృతీ, సాంప్రదాయములనెడివి, పౌరులను క్రమబద్ధంగా క్రమశిక్షణతో జీవింపచేస్తున్నవి. పౌరులని ఎందుకనవలసి వచ్చినదీ, జనులని అనవచ్చును కదాయని మీరు ప్రశ్నించవచ్చు. పురములను (గృహ ఆవాసములందు) వసించువారికి కొన్ని కట్టుబాటులు, వాటిని ఆచరించుటకు, ఆచరింప చేయుటకు సదుపాయాములూ ఉంటాయ్. భావి పౌరుల సంతతికి ఆ సంస్కృతీ సాంప్ర దాయమును ఇంటినుండే ప్రారంభించే ఓ సత్సాంప్రదాయాన్ని ఆనాడు అలవరచారు.

ఉదయముననే లేవడం, కాలకృత్యములను తీర్చుకుని, దీప ఆరాధన చేయడం, తిథి, వార నక్షత్రములను చెప్పి వారిచే చెప్పించడం, ఇష్టదైవాన్ని ప్రార్థింపచేయడం, అలా వీలుకానినాడు సాయం సమయమున సూర్యుడు అస్తగిరికి వెడ్తూన్న సమయంలో, చంద్రుడు తన వెలుగు రేఖలను ప్రసరింప నుద్యమించే సమయంలో – వీరూ వారూ అనే ప్రస్తావన లేకుండా, ఇంట్లోనివారూ, ఆ సమయంలో ఇంటికి వచ్చినవారిచే – దీపాన్ని వెలిగింపచేస్తూ –

**దీపం జ్యోతీ పరబ్రహ్మ సర్వతమోపహ**
**దీపేన సాధ్యతే సర్వం । సంధ్యా దీపం నమోస్తుతే –**

అంటూ చెప్పి, చెప్పించి, ఆరోజు పాడ్యమి అయితే పాడ్యమి, విదియయైతే అది శుక్లపక్షమో, కృష్ణపక్షమో వివరిస్తూ, ఆ తిథులందు ఏ ఏ పండుగలు వచ్చేదీ వాటికే విశిష్టత ఉండేదీ కూర్చోపెట్టి చెప్పేవారు. సంవత్సర ప్రారంభమైన ఉగాది (ఆంగ్ల వత్సరం కాదు) నుంచీ ప్రారంభించేవారు.

సంవత్సరానికి పన్నెండు మాసములు, పన్నెండు మాసముల్లోనూ శుక్లపక్షమనీ, కృష్ణపక్షమనీ, రెండు పక్షముల వంతున మొత్తం 24 పక్షములు వస్తాయనీ, రోజుకొక తిథి చొప్పున 15 తిథులు రావలసినప్పటికినీ, పధ్నాలుగు తిథులే క్రమంలో వచ్చి, పక్షాంతమున శుక్లపక్ష, కృష్ణ పక్షములలో అంత్య తిథిగా పదిహేనవ తిథిగా, ఒక పక్షములో పౌర్ణమీ, మరో పక్షంలో అమావాస్య వస్తాయనీ, అందువలననే పదహారు తిథులనీ చిన్నతనంలోనే చెప్పేవారు.

సంవత్సరంలో వచ్చే ఆ పదహారు తిథులకూ, పదహారు ప్రత్యేక పండుగలు వస్తాయనీ, వాటినే షోడశ పర్వదినములనీ (పదహారు పర్వదినములనీ) అనడంకద్దు.

ఉగాదినుంచీ యీ షోడశ పర్వక్రమాన్ని నాకు తెలిపిన విధంగా పెద్దలు చిన్నతనంలో విశ్లేషించినట్లు) వివరిస్తున్నాను.

**1. పాడ్యమి –** చైత్ర మాస శుద్ధ పక్షంలో వచ్చే పాడ్యమిని 'ఉగాది' యనీ, సంవత్సరాది యనీ పండుగను చేసుకుంటూంటాం. సంవత్సర ఆరంభమూ, వసంత ఋతువు ప్రారంభమూ ఈరోజే! చెట్లన్నీ చిగిర్చి, పచ్చదనంతో, ఆరోగ్య సంపత్తినీ, ఆనంద ప్రతిపత్తినీ కల్పిస్తాయ్. మామిడి తోరణాలను కట్టుకుని ఆరురకాల రుచులను ఉగాది పచ్చడిగా ఆరగిస్తాం. బ్రహ్మాది సర్వదేవతల్నూ ప్రార్థించే రోజున ఇంటిల్లిపాదీ అభ్యంగన స్నానం, దీపారాధనం చేసి, క్రొత్త బట్టలను ధరించి, దైవానికీ పెద్దలకూ వందనము సలిపి పేదలకో, పండితులకో సువర్ణ వస్త్రదానములు యిచ్చి సత్కరిస్తూ, పంచాంగ శ్రవణం చేసేరోజు.

**2. విదియ –** విదియను సోముని విదియగా చంద్రుని విదియగా భావిస్తారు. చైత్రశుద్ధ విదియనాడు సాయంత్రం చంద్రుణ్ణి కనుక పూజిస్తే సమస్త ఐశ్వర్యములూ కలుగుతా యనెడి విశ్వాసమున్నది.

**3. తదియ :** ఈ 'తదియ'నే అక్షయ తదియగా భావించి జగత్ప్రభువుని ధూపదీపాదులతో పూజిస్తారు. వైశాఖ శుద్ధ తదియనే అక్షయ తదియగా భావించడం జరుగుతూంది. ఇది త్రేతాయుగపు యుగాది రోజు అన్ని సుకర్మలకూ ఫలితం సిద్ధిస్తుంది.

**4. చవితి :** భాద్రపద శుద్ధ చవితిని వినాయక చవితిగా భావించి, పత్ర పుష్పములతో వినాయకుణ్ణి పూజించడం, వ్రత అక్షితలు శిరస్సున వేసుకోవడం శ్రేయస్కరం. ఇవి లేకుండా చంద్రుణ్ణి చూస్తే నీలాపనిందలు వస్తాయ్. శ్రీకృష్ణుని వంటి వానికే అపనిందలు తప్పలేదు.

**నాగులచవితి :** ఇది దీపావళి అనంతరం వస్తుంది. స్త్రీలు పుట్టలో పాలుపోసి, చిమ్మిలి (నువ్వుల బెల్లంతో చేసినది) నైవేద్యం పెడతారు. స్త్రీలకు ముఖ్యమైన పండుగ.

**5. పంచమి :** నాగపంచమి శ్రావణశుద్ధ పంచమని నాగపంచమిగా చేస్తారు. పేడతో నాగుల ఆకృతిని చేసేవారు కొందరూ, పుట్టల్లో పాలుపోసి పూజలు చేసేవారు కొందరూ ఇదీ స్త్రీల పండుగ.

**6. షష్టి –** సుబ్రహ్మణ్య షష్టి – చిన్నతనంలో సుబ్బారాయుడు షష్టి అంటూ సుబ్రహ్మణ్యేశ్వరుని గుడికి వెళ్లడం, పడగలు పూలు పండ్లు సమర్పించి అర్చించడం. కొన్ని గ్రామాల్లో తీర్థములు (తిరునాళ్లు) కూడా ఉంటాయ్. పిల్లా పాపలకు పండుగ. మార్గశిర శుద్ధ షష్టినాడు వచ్చేదే సుబ్బారాయుడు షష్టి.

**7. సప్తమి :** రథసప్తమి. సూర్యనారాయణమూర్తిని అర్చించే ముఖ్యమైన పండుగ. తిరుమలలోనూ, సూర్యనారాయణుని క్షేత్రాల్లోనూ అత్యంత వైభవంగా రథయాత్ర జరుగుతుంది. జిల్లేడు ఆకులు శిరముపై నుంచుకుని స్నానం చేసేవారూ, చిక్కుడాకుల్లో పాయసం తినేవారూ అధికం. మాఘశుద్ధ సప్తమినాడీ పర్వదినం వస్తుంది. ఇంటి ముందు రథం ముగ్గుల్ని పెడతారు.

**8. అష్టమి :** గోకులాష్టమి అంటారు. కృష్ణుడు పుట్టినరోజు శ్రావణ బహుళ అష్టమినాడు ఈ పర్వదినమును అత్యంత వైభవంగా పల్లెపల్లెలా చేసుకుంటారు. కృష్ణునికి వెన్నముద్ద నైవేద్యం పెడతారు. రాత్రి గ్రామాల్లో ఉట్టి కొట్టడం వంటి వేడుకల్ని చేసుకుంటారు.

**నవమి :** మహర్నవమి ఇది ఆశ్వీయుజ శుద్ధ నవమి, దసరాల సందర్భములో వస్తుంది. దుర్గాదేవికి విశేష పూజలు చేస్తారు.

సంవత్సర ప్రారంభంలో చైత్రమాసంలో శ్రీరామనవమి వస్తుంది. సీతారామ కల్యాణమును వైభోగంగా చేస్తారు. నవరాత్రులూ వేడుకలు చేస్తారు. భద్రాచలంలో వైభవంగా ఈ కల్యాణం జరుగుతుంది. ప్రభుత్వ అమాత్యులు ముత్యాలూ, పట్టు వస్త్రాలు భద్రాచలరామునికి సమర్పిస్తారు.

**10. దశమి :** విజయదశమి – ఆశ్వయుజ మాసంలో మహర్నవమి తరువాత వచ్చే పండుగ. కొందరు కొత్త పుస్తకాలను పెడతారు, లెక్కలు వ్రాస్తారు.

**11. ఏకాదశి :** ముక్కోటి ఏకాదశీ, వైకుంఠ ఏకాదశి అంటారు. మార్గశిర మాసంలో వస్తుంది. వైష్ణవ క్షేత్రాల్లో ప్రత్యేక ద్వారక దర్శనం ఉంటుంది.

భీష్మ ఏకాదశియని మాఘమాసంలో వస్తుంది. అంతర్వేది నరసింహస్వామి తిరునాళ్లు వైభవంగా 5 రోజులు జరుగుతుంది. సంవత్సరంలో వచ్చే 34 ఏకాదశులూ పుణ్యప్రదమైనవే.

**12. ద్వాదశి :** క్షీరాబ్ధి ద్వాదశి అని కూడా అంటారు. కార్తీక మాసంలో వస్తూంది. కొందరు ఉత్థాన ద్వాదశి అంటారు.

**13. త్రయోదశి :** శని త్రయోదశి – చైత్రమాసంలో శుద్ధ పక్షంలో వస్తుంది. గంగాస్నానం మోక్షకరం.

**14. చతుర్దశి :** నరక చతుర్దశి – అనంత పద్మనాభ చతుర్దశి అని రెండు పండుగలు వస్తాయ్. నరక చతుర్దశి దీపావళి ముందు వచ్చే పండుగ.

**15. పూర్ణిమ :** భాద్రపద శుద్ధ పూర్ణిమ యజ్ఞోపవీతధారణ కనువైనది. కార్తీక పూర్ణిమ దీపారాధనకు విశిష్టత కలది. అమావాస్య భాద్రపదశుద్ధ మహాలయ అమావాస్య అంటారు. దీపావళి అమావాస్య మనమెరిగినదే! ●

రుచికి, సువాసనకి, ఆరోగ్యానికి నాణ్యమైన
"అజంతా"
వక్కపొడి
రవికుమార్ అండ్ కంపెని - చెన్నై
044 25204046, 26171341



# వాయులీన విద్యామేటి!
# వెలలేని గురుభక్తిపరుడు
# అన్నవరపు రామస్వామి

ఆయన్ను రామస్వామి అన్నారుగానీ కృష్ణస్వామి అని ఉంటే పేరోలికంగా ఉండేది. పిన్నతనంలో ఉదయం పొలం పనులకు వెళ్లడం, గేదెలను మేపడం, సంగీతాలాపనంలో కాలక్షేపం చేయడం అదే దినచర్య

మేటి వాయులీన విద్వాంసుడై, దేశ విదేశాలందు ప్రసిద్ధిగని, అవసాన దశలో ఉన్న గురువుకు ఎనలేని సేవ చేయడం గమనిస్తూంటే శ్రీకృష్ణుడు సాందీపుని పట్ల కృతజ్ఞతా భావమే అద్దంలోని ప్రతిబింబంగా కనిపించింది. అందుకే ఆయన్ను కృష్ణునితో పోల్చాను. ఇహ ఆయన జీవితాంశంలోకి వెడదాం!

ఓ అబ్బాయి పధ్నాలుగేళ్ల ప్రాయంలో ఏలూరు నుంచి ఆరణాలకు అరటిక్కెట్టు కొనుక్కుని రైలెక్కి విజయవాడ వెళ్లాడు. స్టేషనులో దిగగానే టిక్కెట్టు కలెక్టర్ పట్టుకుని, పద్నాలుగేళ్లవాడవు అరటిక్కట్టు కొనడమేమిటి, జరిమానా కట్టు అన్నాడట. నా దగ్గరిక పదణాలే ఉన్నాయన్నాడట ఆ బాలుడు. ఏ ధైర్యంతో వచ్చావని హుంకరించేసరికి, నేను ఇక్కడ పారుపల్లి రామకృష్ణయ్య గారివద్ద సంగీతం నేర్చుకోవడానికి వచ్చానండీ – యని చెప్పాడట బేలగా. ఆ టిక్కట్టు కలెక్టరు కూడా సంగీత ప్రియుడు కావడం వల్ల అతణ్ణి విడిచిపెడ్తూ ఆ అబ్బాయి వెళ్లవలసిన చోటికి దారిచూపాడని ఓ పత్రికలో చదివాను. అలా వెళ్లిన ఆ అబ్బాయి పారుపల్లి గోపాలకృష్ణయ్య దంపతుల అభిమానాన్ని సంపాదించి, ఆనాటి గురుకుల సాంప్రదాయానుసారంగా వారింటి వద్దనే ఉండి వాయులీనం అభ్యాసం చేశాడు. ఆనాటి విద్యార్థులు వారాలు చేసుకుని చదివేవారు. రామకృష్ణయ్య గారి సిఫార్సుతో రామస్వామిగారికి వారాల భోజనం లభించింది. ఒక్కొక్కప్పుడు రెండు రోజులు భోజనం లభించేది కాదు. అయినా ఆయన గురువుగారికి చెప్పేవారుకాదు. అలా ఆకలికి ఓర్చుకుంటూ సంగీతం మీద ఉన్న ఆసక్తితో శక్తిని పుంజుకుని సంగీతం నేర్చుకున్నారు. వాయులీనంలో లీనమవుతూ రామస్వామి సుప్రసిద్ధ వాయులీన వాయిద్య నిపుణులయ్యారు. విజయవాడ ఆకాశవాణి కేంద్రంలో గోపాలం, బాలమురళీకృష్ణ, ఓలేటి వెంకటేశ్వర్లుతో నిలయ విద్వాంసులుగా పనిచేశారు. మంగళంపల్లి బాలమురళీకృష్ణ గారి సంగీత కచ్చేరీల్లో పాల్గొన్నారు. అమెరికా వంటి ఇతర దేశాల్లో కూడా ఆయన సంగత కచ్చేరీలు చేశారు. ఎంతోమంది శిష్యులను తయారుచేశారు. తన శిష్యులందర్నీ తన కుమారులని చెప్పుకునే సహృదయం ఆయనది. ఎన్నో సత్కారాలు అందుకున్నారు. తన గురువు పారుపల్లి రామకృష్ణయ్య గారి శత జయంత్యుత్సవాన్ని జరిపించారు. విదేశాల్లో కూడా గురువుల వర్ధంతి జరిపారు. ఆయన తొలి గురువు మాగంటి జగన్నాధచౌదరి చనిపోగా, గురువుగారి కుటుంబాన్ని రామస్వామి గారే ఆదుకున్నారు. ఒకరోజు కాదు ఒక సంవత్సరం కాదు 35 సంవత్సరాలు పాటు ఆ కుటుంబానికి నెలనెలా డబ్బు పంపుతూండేవారు. నా గురువుల అనుగ్రహమే ఈనాటికీ నన్ను సంగీత సాధన చేయనిస్తుందంటారు. అంతేకాదు ఆయన పెళ్లికి ఆయన గురువు పారుపల్లి వారు కచ్చేరీ చేశారని చెబుతూ సంతృప్తి పడిపోతుంటారు.

పశ్చిమ గోదావరి జిల్లాలోని ఏలూరు సమీపంలోగల సోమవరప్పాడులో జన్మించిన రామస్వామిగారి కుటుంబమంతా సంగీత విద్వాంసుల కుటుంబమే! తండ్రి అన్నగారలు సంగీత విద్వాంసులు. ఇలా ఓ మారుమూల కుగ్రామంలో పుట్టిన రామస్వామిగారి పేరు ప్రపంచమంతటా విస్తరించింది. అపార గురుభక్తియే తనకు శక్తి నిచ్చిందనే రామస్వామి వంటి వారు ఈ నవీన ప్రపంచంలో అరుదు.

# 'టాయ్‌లెట్' దానమే అసలైన దానం

**అసోంలో ఐఏఎస్ అధికారి వినూత్న కార్యక్రమం...**

**ప్రజలు కార్పొరేట్ల నుంచి విశేష స్పందన**

**అన్నదానం చేస్తారు... వస్త్రదానం చేస్తారు... ధనం కూడా దానం చేస్తారు. కానీ టాయ్‌లెట్‌ని దానం చేసేవారిని విన్నారా?**





అసోంలోని జోర్హాట్ డిప్యూటీ కమిషనర్ విరేంద్ర మిట్టల్ 2007 బ్యాచ్ ఐఏఎస్ అధికారి. 2016 నుంచి ఆయన స్వచ్ఛభారత్ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. జోర్హాట్ జిల్లాలోని ప్రతి ఇంటిలో మరుగుదొడ్డి ఉండాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నారు. ఇందులో భాగంగా 'దాన్ టాయ్‌లెట్' అనే కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. 'మరుగుదొడ్ల నిర్మాణానికి చాలా అడ్డంకులు ఎదురయ్యాయి. దేవాలయం ఆత్మను పవిత్రం చేస్తే... శరీరాన్ని టాయ్‌లెట్ పవిత్రంగా ఉంచుతుందని ప్రజలకు చెప్పాం. పేదలకు టాయ్‌లెట్‌ని దానం చేస్తే అంతకు మించిన దానం మరొకటి లేదని వివరించాం' అని మిట్టల్ వెల్లడించారు. 'దాన్ టాయ్‌లెట్' కార్యక్రమానికి కార్పొరేటర్లు స్పందించారు. మధ్యతరగతి ప్రజలు కూడా పెద్ద ఎత్తున విరాళాలు అందించారు. జిల్లాలో ఓ వితంతువుకు మిట్టల్ స్వయంగా టాయ్‌లెట్ డొనేట్ చేశారు. ఆయన దారిలో అనేకమంది ప్రభుత్వ అధికారులు, వారి బంధువులు కూడా మరుగుదొడ్లు కట్టించి దానం చేశారు.

*Lovely Stay at Holy Tirupathi* *The Gateway of Lord Balaji*

**HOTEL MAYURA**

**204, 209, T.P. Area, Tirupati - 517 501 (A.P.)**
**(Opposite Bus Station)**
**Phone : 0877-2225925, 2225251, Fax : 0877-2225911**
**e-mail : mayurahotels@yahoo.co.in, Grams :**



# శ్రీ భగవద్గీతా మకరందం!

శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాములవారు



116

## పదునెనిమిదవ అధ్యాయము - మోక్ష సన్న్యాస విభాగయోగము

**77. తచ్చ సంస్మృత్య సంస్మృత్య రూపమత్యద్భుతం హరేః**
**విస్మయో మే మహాన్ రాజన్! హృష్యామి చ పునః పునః**

**వ్యాఖ్య :** క్రిందటి శ్లోకమును భగవానుని బోధవలన కలుగు ఆనందము తెలుపబడినది. ఈ శ్లోకమున భగవానుని విశ్వరూపమును తలంచుకొని నపుడు, భావించినపుడు కలుగు దివ్యానుభూతి, పరమానందము వ్యక్తము చేయ బడుచున్నది.

'హృష్యామి చ పునః పునః'- సంజయుడు భగవానుని బోధను, రూపమును తలంచుకొని ఆనందము పట్టలేకున్నాడు. అతనికి కలిగిన ఆశ్చర్యమునకున్ను అంతులేకున్నది. ప్రతివాడును ఈ దశను అనగా 'అతిహర్ష' దశను ఎప్పటికైనను (జ్ఞానప్రాప్తిచే) పొందవలసియేయున్నాడు. నశ్వర ప్రపంచ భావనను వీడి శాశ్వత భగవత్స్వరూపమును చింతించునపుడు కొందఱు ఆనందము పట్టలేక చిందులు ద్రొక్కుదురు. కొందఱు యెలుగెత్తి గానము చేయుదురు (సామగానము వలె). కొందఱు ఆనందపారవశ్యముచే నృత్యము చేయుదురు. ఇవియన్నియు అతిహర్షము నకు చిహ్నములు. సంజయునకు గీతాశ్రవణానంతరము, విశ్వరూప సందర్శనా నంతరము దన్మనదాదులచే అట్టి మహాదానందమే కలిగినది. ఆ విషయమునేయతడీ రెండు శ్లోకముల ద్వారా ధృతరాష్ట్రునకు వ్యక్తపఱచెను.

**78. యత్ర యోగేశ్వరః కృష్ణో యత్ర పార్థో ధనుర్ధరః**
**తత్ర శ్రీర్విజయో భూతి ర్ధ్రువా నీతిర్మతిర్మమ.**

**వ్యాఖ్య :** గీతాగ్రంథ మీశ్లోకముతో పరిసమాప్తమగుచున్నది. భగవత్సాన్నిధ్య మందు, భక్తుని సాన్నిధ్యమందు ఎట్టి శుభప్రదమైన వాతావరణమేర్పడునో ఈ శ్లోకము ద్వారా వెల్లడిచేయబడినది. ఎచట యోగేశ్వరుడగు శ్రీకృష్ణభగవానుడుం డునో, మఱియు నెచట ధనుర్ధారియగు అర్జునుడుండునో అచట ఐశ్వర్యము, విజయము, మున్నగునవి వెలయుచుండునవి చెప్పబడినది. కాబట్టి విజయమును, నీతిని, జ్ఞానసంపదను అభిలషించువారు భగవచ్చింతనాదుల ద్వారా సాక్షాత్ భగవానుని తమ హృదయమందు ప్రతిష్ఠింపజేసికొనవలెను.

భగవంతుడగు శ్రీకృష్ణుడుండుచోటే కాక, భక్తుడగు అర్జునుడుండుచోట గూడ అట్టి విజయాదులు సంభవించునని యేల చెప్పబడెననగా, అర్జునుడు సామాన్య భక్తుడు కాడు. ధనుర్ధారియగు భక్తుడు. అనగా బాహ్యశత్రువుల నే ప్రకారము గాండీవముచే జయించివైచెనో, అట్లే అంతఃశత్రువులనుగూడ గీతా జ్ఞానరూప ధనస్సుచే ఛేదించివైచి మోహరహితుడై విలసిల్లెను (నష్టోమోహః). ఈ ప్రకారముగా అజ్ఞానము నశించిన భక్తుడు సాక్షాత్ భగవంతుడే యగుచున్నాడు. (బ్రహ్మవిద్బ్రహ్మైవ భవతి). కావున ప్రకృతిని జయించినట్టియు, మాయాశత్రువును జ్ఞానఖడ్గముచే, జ్ఞానధనస్సుచే విచ్ఛిన్న మొనర్చినట్టియు భక్తుడుండుచోటగూడ భగవత్సాన్నిధ్యమందువలె విజయ సంపదాదులు వర్ధిల్లుచుండుటలో ఆశ్చర్యమేమియును లేదు. అయితే ఇచట తెలిపినది సామాన్యభక్తుని విషయముకాదనియు, అజ్ఞానమును, కామక్రోధాదులను జయించి ప్రకృతిపై విజయమును సాధించిన (ధనుర్ధరుడగు) భక్తుని విషయమే చెప్పబడినదనియు నెఱుగవలెను. కాబట్టి గీతాజ్ఞానరూప మహాధనస్సును జేబట్టినవాడును, నిష్కామ కర్మ, భక్తి, జ్ఞాన, ధ్యాన వైరాగ్యాదులను, అస్త్రములను ధరించినవాడు నగు భక్తుని చెంత సాక్షాత్ భగవానుని సాన్నిధ్యమందువలె విజయాదులు వర్ధిల్లుచుండునని భావము. అట్టి పరమభక్తులు, జ్ఞానులు సాక్షాత్ భగవత్స్వరూపులుగనే యుందురు. కావున దైవమందెట్టి పవిత్రీకరణశక్తి యుండునో వారియందున్ను అట్టి శక్తి యుండును. ఏలయనిన, అతిశయభక్తిస్థితియందు, లేక జ్ఞానస్థితియందు, భక్తునకును భగవంతునకును, లేక జ్ఞానికిని దేవునకును భేద ముండదు. (జ్ఞానీత్వాత్మైవ మే మతమ్).

మఱియు 'ధనుర్ధరః' అను పదము కర్మయోగమును, నిర్మల అనుష్ఠానమును గూడ సూచించుచున్నది. ప్రతి వ్యక్తికిని తత్త్వబోధతో బాటు అనుష్ఠానముగూడ ఉండవలెనని ఆ పదముచే స్పష్టమగుచున్నది.

ఎచట శ్రీకృష్ణుడుండునో అచట విజయ, ఐశ్వర్యము లుండునని తెలుపుటవలన ప్రతివారును తమ గృహమందును, తమ హృదయమందును భగవంతుని స్థాపించు కొని నిరంతరము అర్చట పూజాధ్యానాదులు సలుపుచుండినచో అచ్చోట సాక్షాత్ పరమాత్మయే నివసించుచుండును. గావున అట విజయైశ్వర్యాదులు తప్పక నుండ గలవు. అట్లే ఎచట భక్తి జ్ఞాన వైరాగ్యాదులు, దైవీసంపత్తి గలిగియున్న మహనీయులు, భక్తవర్యులు నివసించుచుందురో అచ్చోట ధనుర్ధారియగు అర్జునుని సన్నిధానమందువలె విజయాదులు వర్ధిల్లునని గ్రహింపవలెను. లోకమునందును ఇప్పుడు భగవత్పూజాదులు జరుగుచోట, మహనీయులుండుచోట శుభప్రదమైన వాతావరణము, విజయాది సల్లక్షణములు ఉండియుండుట మనము చూచుచునే యున్నాము.

ప్రతిజీవియు విజయమునే కోరునుగాని అపజయమును గాదు. సంపదనే కోరునుగాని దారిద్ర్యమునుగాదు. కాని అవి లభించుట కుపాయమేమి? ఆ యుపాయ మీ శ్లోకమున చెప్పబడినది. దానిని కార్యాన్వితి మొనర్చుకొనినచో తప్పక ఆ విజయాదులు జనులకు లభించగలవు. శ్రీకృష్ణపరమాత్మను వారి హృదయమందు, వారి గేహమందు చేర్చుటయే ఆ యుపాయము. భగవంతుని భక్తిపూర్వకముగ ధ్యానించుచు భగవత్సాన్నిధ్యము నను భవించుచుండుటయే ఆ యుపాయము. ఎచట శ్రీకృష్ణుడుండునో అచట విజయాదు లుండుట తథ్యము. కాబట్టి భగవత్సాన్నిధ్యమును గలుగజేచునుండు భగవద్భక్తులకు విజయాధులు తప్పక సిద్ధించితీరును. అట్లే మహనీయులగు జ్ఞానులు, యోగిపుంగవులు మున్నగువారి సాంగత్యమందును అట్టి మహచ్ఛక్తి కలుగగలదు. కావున భగవత్సాన్నిధ్యము, సజ్జనసాంగత్యము రెండిటిని కలుగజేసికొనుచు శ్రీకృష్ణార్జునుల (నవనారాయణుల) యిరువురి సాంగత్యశ్రీని అనుభవించుచుండవలెను.

మఱియు ఎచ్చోట (ఏ పక్షమున) శ్రీకృష్ణుడు, అర్జునుడు ఉండునో, ధర్మమే పక్షమున నుండునో అచట (ఆ పక్షమున) విజయము తప్పక కలుగునను వాక్యమును చెప్పుట ద్వారా సంజయుడు పాండవ పక్షముననే విజయము కలుగునను భావమును ధృత రాష్ట్రునకు ధ్వనింపజేసెను. (ఆ వాక్యమును వినియైనను ధృతరాష్ట్రుడు సంధి చేసికొని యుద్ధమును మాన్పించుట శ్రేయస్కరమని యాతనికి గూఢముగ బోధింపబడినది).

ఈ శ్లోకమందలి 'ధ్రువానీతిః' అను పదమునకు "నీతి మున్నగునవి తప్పక కలుగును" అని కొందఱు అర్థము చెప్పిరి.

గీతయొక్క అంతమున సంజయునిచే బోధింపబడిన ఈ "యత్రయోగేశ్వరః కృష్ణో..." – అను మహత్తరమగు శ్లోకమును భక్తులు మఱల మఱల జ్ఞాపకము చేసికొనుచు భగవత్సాన్నిధ్యమును తమ హృదయమున నిరంతరము కలుగజేసికొనుచు భగవదనుగ్రహముచే జీవితములను నాందమయములుగ నొనర్చు కొందురుగాక! మఱియు భగవానునిచే కరుణతో బోధింపబడిన ఈ గీతాశాస్త్రము నంతను చక్కగ పఠించి, అనుష్ఠించి, ఆత్మానుభూతిని బడసి జన్మరాహిత్యరూప నిత్యానందపదవి నొందుట ద్వారా మానవ జీవితమును కృతార్థము చేసికొందురు గాక!

**ఇది శ్రీ వ్యాసముని విరచితమైనదియు, నూఱువేల శ్లోకములుగలదియును,**
**ఛందోబద్ధమైనదియు నగు శ్రీమహాభారతమున భీష్మపర్వమునగల**
**ఉపనిషత్ప్రతిపాదకమును, బ్రహ్మవిద్యయు, యోగశాస్త్రమును,**
**శ్రీకృష్ణార్జునసంవాదమును నగు శ్రీ భగవద్గీతలందు మోక్షసన్న్యాసయోగమను**
**పదునెనిమిదవ అధ్యాయము సంపూర్ణము**
**హరిః ఓం తత్ సత్**
**శ్రీ పరబ్రహ్మార్పణమస్తు**
**ఓమ్.**



# సాహితీ సరస్వత్యాంశ సంభూతుడు - షణ్ముఖశర్మ

యోగాచార్య డా॥ పి.జి. కృష్ణమూర్తి, హైదరాబాద్

సమకాలీన సనాతన ఆంధ్ర వాఙ్మయవిశ్లేషకులుగా సంస్కృతాంధ్ర పండితులుగా శృతి, స్మృతుల పరిశోధకులుగా ఆపై మహోపన్యాసకులుగా గణుతికెక్కిన మహోన్నతమూర్తి. ప్రముఖాంధ్రుడు శ్రీ సామవేదం షణ్ముఖశర్మ గారు. ఒరిస్సా రాష్ట్రంలో చిన్న కుగ్రామంలో 1967లో జన్మించి శ్రీకాకుళ ఆంధ్ర ప్రాంతంలో విద్యనరసి యావదాంధ్ర రాష్ట్రంలోనూ, కొంతవరకు తమిళనాట కూడా అనన్య సామాన్యవక్తగా, అద్భుత వ్యాఖ్యాతగా కీర్తిప్రతిష్ఠలు పొందే స్థాయి చేజిక్కించుకున్న శ్రీ సామవేదం అభినందనీయులు. మన పురాణ ఇతిహాసాలలోగాని, వేద, యోగ, సంగీత, సాహిత్య విషయాలలోగాని ఏ అంశంపైనైనా తడుముకోకుండా తడబడ కుండా అనర్గళంగా ఉపన్యసించే ప్రతిభగల బహుకొద్దిమందిలో శ్రీ సామవేదం అగ్రగామి. గూఢాతిగూఢమైన తత్వ విషయాలపై వారి విపులీకరణ, వ్యాఖ్యానం మనలో క్రొత్త తేజాన్ని, ఉత్సాహభరిత ఆనందాన్ని నింపుతుందనేది నిస్సందేహం!

బర్హాన్‌పూర్ విశ్వవిద్యాలయం నుండి ఆర్థిక శాస్త్రంలో ఆనర్స్ డిగ్రీ పొంది, 1998 నుండి 1995 వరకు స్వాతి తెలుగు వారపత్రికకు సంపాదక వర్గంలో సేవలందించిన సామవేదం వారు తొలిసారిగా ఫిలిం రంగంలో 1955లో పాటలు రాసి అడుగిడినారు. అలా సాగిన ఫిలిం గీతాల రచనలు 200 కు పైబడి ఆ చలన చిత్రాలకు, పాటలకు అవార్డులు తెచ్చిపెట్టాయి.

శ్రీ షణ్ముఖశర్మగారి అసలైన సరస్వత్యార్చన, సారస్వత వ్యవసాయం వారు ప్రారంభించిన తెలుగు మాస పత్రిక, భారతీయ మానస పత్రికైన ఋషిపీఠం ద్వారానే సంపన్నం అయింది. అందులో ఆకర్షణలు మన వేద సంస్కృతి కుసుమాల సౌరభాలే! అవి ప్రోవుపరచి కట్టిన సాంస్కృతిక సౌధాలే!

భారతదేశంలో పలు ప్రాంతాలలో వారిస్తున్న సాంస్కృతిక, భారతీయ తత్వ సమున్నత్య ఉపన్యాసాలు విలువలు కల్గిన జీవన విధానానికి, సాంస్కృతిక వికాసానికి రాజమార్గాలు వేస్తున్నాయనడంలో సందేహం లేదు.

శివకవిగా ప్రసిద్ధి గాంచిన శ్రీ సామవేదం వారు మహాశివునిపై 1000 పాటలు రాయగా అందులో నుండి ఎంపిక చేసిన 111 పాటలు మాత్రమే ఆయన 'శివపదం'. అవి శివతత్వం, లీలలపై విశ్లేషణనిస్తూ భక్తిభావావిష్కరణ చేసాయి. మరొక గ్రంథం 'నీలకంఠేశ్వర' శివుని కంఠ వర్ణనలో 110 పద్యాల మాలగా వెలువడింది. ఇంకొకటి "అగ్ని". ఇది అగ్ని తత్వాన్ని వేదోక్తంగా, ఉపనిషద్ మూలంగా వ్యాఖ్యానించినది. సామవేదం వారి 'అన్నమాచార్య' కవిగా ఆ సంకీర్తనాచార్యుల ఘనతను చాటేదిగా ఉంది. శ్రీ శర్మగారి మరో పద్యహారం 'రామచంద్ర ప్రభో' - శ్రీరామ అవతార విభవ వర్ణణ అష్టోత్తరశతకుసుమాల అర్చన. అలాగే 'గంగావతరణం' నృత్య రూపకం భగీరథుని తపఃఫలితంగా దివి నుండి భువికి దిగివచ్చిన గంగ ఆవిష్కరణ. ఇంకా వీరి "శివానందలహరి" ఆదిశంకరుల కృతికి తెలుగులో అక్షర ఆకృతులు దిద్దిన ఆధ్యాత్మిక బోధగా జెమినీ టి.వి.లో ధారావాహికా 52 వారాలు మే 2000 నుండి ప్రసారమయిన అద్భుత కార్యక్రమంగా శ్రోతలచే విశేషంగా ఆదరించబడింది. ఈ టి.వి.లో ప్రతి ఉదయం వీరి విష్ణుసహస్ర నామ వ్యాఖ్యాన వివరణను గూర్చి వేరే పేర్కొనే పనేలేదు. గత రెండు సంవత్సరాలపైగా ప్రసారం అయిన ఈ కార్యక్రమానికి సమయం తక్కువైందని అశేష శ్రోతలు తమ ఆసక్తిని వ్యక్తపరచారు. "కాశీ వైభవం" కూడా అలాంటి బోధే. ఈ టీ.వి. ద్వారా వరుసగా 2002 నుండి ప్రసారమయినది. ఆనాటి వీరి ధారావాహిక శ్రోతలను మంత్రముగ్ధులను గావిస్తున్న ఈ టీ.వి. అనుదిన ఉదయ కార్యక్రమం "లలితా సహస్రనామ" వ్యాఖ్యానం.

శ్రీ సామవేదం షణ్ముఖశర్మ గారు బ్రిటన్, అమెరికా మొదలగు దేశాలలో పర్యటించి భారతీయ సాంస్కృతిక వైభవాన్ని గూర్చి అనేకచోట్ల ప్రసంగించి విదేశీయులను సహితం ఆకట్టుకొన్నారు. వీరి ఆడియో క్యాసెట్లు : శ్రీ మాతా లలితా, శివ పదం, శివనవరత్నాలు, అష్టలక్ష్మీ స్తుతి, శ్రీరామదూత జై హనుమాన్, శ్రీ వెంకటేశ్వర సుప్రభాతం, జానపదంలో శివపరివారం ధన్యోస్మి అనే శీర్షికలతో వెలువడినాయి.

శ్రీ సామవేదం వారి 'ఋషిపీఠం' మార్గదర్శి మార్కెటింగ్ విభాగం వారిచే మార్కెట్ చేయబడటం ఒక ఎత్తైతే వారి 'కాశీఖండం' అఖండ ఆదరణ పొందిన మహా వ్యాఖ్యానంగా ఇటీవలి కాలంలో హైదరాబాద్‌లో విన్న మహాజనులందరి నోట శ్లాఘించబడ్డది. వేదవ్యాస విరచితమైన కాశీఖండాన్ని శ్రీనాథకవి తెలుగు జిలుగులు, తెలుగు భాషా సోయగాలు, ప్రసంగవశాన వెలుగు చూచిన అనేక పుణ్యక్షేత్రాల విశేషాలు, అన్నిటికీ మించి కాశీక్షేత్ర మహిమ సామవేదం వారి నోట అద్భుత శిల్పాకృతులు దాల్చి అందరినీ అమితంగా ఆకట్టుకున్నాయి. ముందు చెప్పిన విధంగా శ్రీ శర్మగార్కి మన పురాణ ఇతిహాసాలు, ఉపనిషత్తులు, సంగీత, యోగశాస్త్ర సాహిత్యాలు గళదీపికలై వెలుగొందుతున్నాయి. ఇలాంటి మహాపండితుడు, మహావక్తను ఆంగ్ల సాహిత్యంలోని శ్యామ్యూల్ జాన్సన్‌లో పోల్చడం ఈయన విద్వత్తును తక్కువగా చేసి చెప్పడమే అవుతుంది. భారతదేశానికి అందునా ఆంధ్ర రాష్ట్రానికి గర్వకారణమైన ఈ విజ్ఞాన గని పదికాలాలపాటు పదిలంగా వర్థిల్లి మన శాస్త్ర పురాణ వేద వాఙ్మయ సౌరభాలను ఇంకా గుభాళింపచేయాలనీ, మన జనుల మానసిక వికాసాన్ని పెంపొందించాలని ఆశిద్దాం. ●

## భోగరాజు వారి హితోక్తి

డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యలో దేశభక్తితో బాటు గొప్ప వ్యాపార దక్షత కూడా వుంది. ముందుచూపుతో బందరులో అతి చిన్న స్థాయిలో స్థాపించిన సంస్థలు నేడు విశ్వవ్యాప్తం అయినాయి. పొదుపరి, నిరాడంబరుడుగా పేరు పొందాడు. ఒకసారి ఓ ఆప్తమిత్రుడు కూతురు పెళ్లి కోసం అయిదువేలు అప్పు కావాలని పట్టాభి గారిని అడిగాడు.

"నేనెందుకు, ఫలానాచోట తీసుకోవచ్చు కదా" అని మిత్రునికిస్తూ ప్రశ్నించారట. అందుకు మిత్రుడు "అక్కడైతే పన్నెండు శాతం వడ్డీ, నువ్వైతే పది శాతానికే యిస్తావని..." అని నసిగాడాయన.

పట్టాభి కాసేపు మౌనంగా మనసులోనే లెక్కలు కట్టి, మిత్రుడు అడిగిన అయిదువేలకు రెండు శాతం వడ్డీ కట్టి, ఆ తేడా మొత్తం మిత్రునికిచ్చి, "వెళ్లి అక్కడే డబ్బు తెచ్చుకో. డబ్బు లావాదేవీలు స్నేహాన్ని పాడుచేస్తాయి" అని హితవు చెప్పి పంపేశారట.

# తెలుగువాడు ఎంతెంతగా ఆంధ్రోద్యమ కవితాగానం చేశారయా!

## అందరు తెలుగువాళ్లూ ఒక్కటే అన్నారయా!

విభిన్న రాజకీయ భావాలు కల ప్రజా నాయకులు, ప్రతినిధులు ఈ ఆంధ్ర మహాసభల నాయకత్వ బాధ్యతలు నిర్వహిస్తూ ప్రజలను ఉద్యమోన్ముఖం చేశారు. ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు ఏర్పాటు, మాంటెగ్ – చేమ్స్‌ఫర్డ్ సంస్కరణలు, మద్రాస్ శాసనసభ 1938 నాటి తీర్మానం, శ్రీబాగ్ ఒడంబడిక, భువనగిరి ఆంధ్ర మహాసభ, 1947 నవంబర్ 27 నాటి నెహ్రూ విధాన ప్రకటన, థార్ కమిషన్, జె.వి.పి. కమిటీ రిపోర్టు మొదలైనవి ఈ ఉద్యమ ప్రస్థానంలో కొన్ని ముఖ్యమైన మైలురాళ్లు. స్వామి సీతారాం నిరాహారదీక్ష, పొట్టి శ్రీరాములు ఆత్మాహుతి ఈ ఉద్యమానికి పరాకాష్ఠ.

ప్రజా ఉద్యమాలు, సాహితీ ప్రక్రియలు పరస్పరాశ్రితాలు, సామాజిక వ్యవస్థను కుదిపివేసే ఉద్యమాల ప్రభావం సాహిత్యం మీద, సాహిత్యం ప్రభావం ఉద్యమాల మీద ఉంటుంది. ఈ రెండూ పరస్పర ప్రేరితాలు. దాదాపు అర్ధశతాబ్దం పాటు సాగిన ఆంధ్రోద్యమ ప్రభావం ఇతర సాహితీ ప్రక్రియలకన్నా కవిత్వం మీద ఎక్కువగా ఉన్నట్టు కనబడుతుంది. ఈ ఉద్యమంలోని ఒడిదుడుకులు, వివిధ దశలన్నీ తెలుగు కవిత్వంలో చోటు చేసుకున్నాయి. ఆంధ్రోద్యమ కవులుగా కొందరు కవులు తెలుగు సాహిత్య చరిత్రలో సుస్థిర స్థానం సంపాదించుకున్నారు. కొన్ని నవలల్లోనూ, కథానిక ల్లోనూ ఆంధ్రోద్యమ నేపథ్యం అనుషంగికంగా చిత్రింపబడింది. కొన్ని జానపద కళారూపాలు ఉద్యమ ఆశయాలను ప్రచారం చేశాయి. శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి గారు 'ఎ–క్క–డా' లంగరందదు' వంటి కథల్లో ఆంధ్రోద్యమ ఆవేదనను వ్యక్తం చేశారు. చింతా దీక్షితులు గారు 'సూరీ–సీతీ–వెంకీ' పాత్రలలో అల్లిన కొన్ని కథల్లో ఈ ఉద్యమ నేపథ్యం కనబడుతుంది. త్రిపురనేని గోపీచంద్, ముళ్లపూడి వెంకటరమణ, కలువకొలను సదానంద, మధురాంతకం రాజారాం, పట్టికోట ఆళ్వార్ స్వామి, కాంచినేపల్లి చినవెంకట్రామారావు మొదలైన కథా రచయితల రచనల్లో ఆనాటి సామాజిక జీవన చిత్రణం వ్యక్తీకరింపబడింది.

కవిత్వం విషయానికి వస్తే 'విశాలాంధ్రోద్యమ కవిత్వం'లో ఆంధ్ర మాత స్తుతి, గత వైభవ ప్రశంస, మేల్కొలుపు గీతాలు, ఆంధ్ర జాతీయ గీతాలు, భారత స్వాతంత్ర్యోద్యమ కవిత, ఆంధ్రరాష్ట్ర పోరాట కవిత, అమరజీవికి అక్షరాంజలి, రాష్ట్రోదయంపై ఆనందగీతాలు, కర్నూలు రాజధానా – అధిక్షేప కవిత్వం, విజయాంధ్ర కవిత్వం, విశాలాంధ్రలో ప్రజారాజ్యం, ఆంధ్రావతరణం, వేర్పాటువాద కవిత్వం, సమైక్యాంధ్ర పరిరక్షణ మొదలైన అంశాలు ప్రధానమైనవి.

భారత జాతీయోద్యమంలో 'దేశమాత'ను నుతించిన తెలుగు కవులు, ఆంధ్రోద్యమంలో 'ఆంధ్రమాత'ను స్తుతించిన ప్రథమాంధ్ర ఆధునిక కవి మంగిపూడి వేంకటశర్మగారు. వీరి 'ఆంధ్రమాత' కవితాఖండిక తెలుగునేలపై ప్రవహిస్తున్న నదులను, అలరారే క్షేత్రాలను, ఇక్కడి మహాకవులను, ఆదర్శ అమాత్యులను, విదుషీమణులను కీర్తించింది. 1911లోనే మంగిపూడివారు 'ఆంధ్రదేశ ప్రశంస' శీర్షికన వెలువరించిన పద్యాలు, ఆంధ్రదేశ ప్రాచీన వైభవానికి పట్టిన నివాళులు.

విశ్వకవి రవీంద్రుని 'జనగణమన' గీతాన్ని అనుకరించి, ధామరాజు పుండరీ కాక్షుడు, వరధరభరసుఖదాయిని జయహే–ఆర్యవరాంధ్ర సుజాతా' గీతంలో తెలుగు తల్లిని **మృదు మధు భాషాభూషితగా, సుందర శ్యామల విరాజితగా** వర్ణించారు. దాదాపు అదే బాణీలో జంపన చంద్రశేఖరావు, **'జెయ్ జెయ్ జెయ్ జెయ్ – ఆంధ్ర మాతా!** గీతం రాశారు.

'నిజామ్ రాష్ట్ర ప్రశంస' అనే కావ్యంలో శేషాద్రి రమణ కవులు తెలుగు నేలపై విలసిల్లే వివిధ ప్రాంతాలను ప్రశంసించారు. 1932లో దుగ్గిరాల బలరామకృష్ణయ్య గారి 'తెలుగుసీమ' కావ్యం వెలువడింది. 1940లో కొండా వెంకటప్పయ్య 'గుంటూరు గొప్ప' పేర ఒక సుదీర్ఘ గీతాన్ని ప్రచురించారు. చందోలు ఆనందకవి 'తెలుగు గడ్డ' శీర్షికన ఒక పద్య కావ్యాన్ని ప్రకటించారు.

1930 మార్చి మూడవ తేదీన జోగిపేటలో సురవరం ప్రతాపరెడ్డి గారి అధ్యక్షతన జరిగిన ప్రథమాంధ్ర మహాసభ –

**'ఆంధ్రదేశపు మట్టి – అది మాకు కనకమ్ము**
**ఆంధ్రదేశపు జలము – అమృతంపురసము**
**ఆంధ్రదేశపు గాలి – అది మాకు ప్రాణమ్ము**
**ఆంధ్రదేశమే మాకు – అమరదైవతము'**

అనే ప్రబోధ గీతంతో ప్రారంభమైంది.

అనేక సభలు, సమావేశాల్లో ప్రార్థనాగీతంగా మార్మోగిన ఆంధ్రోద్యమ గీతమిది. రాయప్రోలు సుబ్బారావు, అబ్బూరి రామకృష్ణారావు, నాయని సుబ్బారావు, బాలాంత్రపు వేంకటరావు, దేవులపల్లి కృష్ణశాస్త్రి మొదలైన కవులందరూ ఆంధ్రుల గత వైభవాన్ని ప్రశంసించినవారే.

'జన్మభూమి' గీతం ద్వారా ప్రగాఢమైన దేశభక్తిని ప్రదర్శించిన రాయప్రోలు సుబ్బారావుగారి "ఆంధ్రావళి"లోని 'ప్రబోధము', 'ఆంధ్రమాత', 'తెలుగు తల్లి' మొదలైన ఖండికల్లో గత వైభవ ప్రశంస వ్యక్తమైతున్నది. పుట్టపర్తి నారాయణాచార్యులవారు అనేక పద్యాల్లో 'ఆంధ్ర ప్రశస్తి'ని వర్ణించారు. విశ్వనాథ సత్యనారాయణ 'ఆంధ్ర పౌరుషము'ను, 'ఆంధ్ర తేజము'ను అనేక పద్యాలలో అభివర్ణించారు. గుర్రం జాషువా, పెనుమర్తి వెంకటరత్నం గారు 'అఖండ గౌతమి'ని స్తుతించారు. 'కావేరి' పేరు వినగానే పులకించి, పరవశించిపోయే 'అబ్బూరి' తెలుగు సాహితీ లోకానికి ఒక 'నదీసుందరి' (రూపకం)ని అందించారు. దాశరథి 'మంజీర'ను అనితరసాధ్యంగా వర్ణిస్తూ విశ్వనాథవారు 'కిన్నెరసాని పాటలు' వివరించారు.

ఆంధ్రోద్యమ కాలంలో మేల్కొలుపు గీతాలతో ప్రజల్లో ఉద్యమ చైతన్యం రగిలించిన వారిలో ప్రముఖులు త్రిపురనేని రామస్వామి చౌదరిగారు ఆంధ్రుల్లో ఆత్మవిశ్వాసాన్ని, ఆత్మగౌరవాన్నీ ఇనుమడింపజేసిన చైతన్యరావాలు. ఆరోజుల్లో **'వీరగంధము తెచ్చినారము – వీరుడెవ్వడో తెల్పుడీ'** గీతంలో పాటు ఊరూరా, వాడవాడలా విశేష ప్రచారాన్ని పొందిన గీతం అంతేకాదు అంటూ 'మందేరా' అంటూ వ్రాసిన గేయం!

**'బ్రహ్మపురము మందేరా**
**పర్లాకిమిడి మందేరా**
**కాదని వాదుకు వస్తే**
**కటకం దాక మందేరా'**

అనే దృఢ సంకల్పాన్ని ఉద్యమానికందించిన నిబద్ధ 'కవిరాజు' త్రిపురనేని.

జాతీయోద్యమ ప్రధాన స్రవంతి ఉధృతితో ఊపు తగ్గిన ఆంధ్రోద్యమానికి కొత్త జవాన్నీ, జీవాన్నీ అందించడానికి 1945లో 'ప్రజాశక్తి ప్రచురణాలయం' ఆంధ్ర జాతీయ గీతాల రచనకు పిలుపు నిచ్చినప్పుడు అనేక గీతాలు అందాయి. వాటిలో కొండేపూడి లక్ష్మీనారాయణగారి **'పాడరా ఓ తెలుగువాడా! – పాడరా ఓ కలిమి రేడా!'** గీతం గారి – **'తెలుగు తేజము దీప్తి చెందగ – తెలుగు వెలుగులు దిశలు నిండగ'** గీతం. వీటిత పాటు మరికొన్ని గీతాలను ప్రజాశక్తి ప్రచురణాలయం వారు 1945–46లో 'ఆంధ్ర జాతీయ గీతాలు' పేరుతో ఒక సంకలనాన్ని ప్రకటించారు. వేములపల్లి శ్రీకృష్ణగారి **'చెయ్యెత్తి జైకొట్టు తెలుగోడా! – గతమెంతో ఘనకీర్తి గలవోడా'** గీతం, పులుపుల వెంకటశివయ్య గారి **'వలనాడు వెలలలేని మాగాణిరా!'** – గీతాలు ఎందరో ఊగ్రూతలూగించాయ్.

పైడిపాటి సుబ్బరామశాస్త్రిగారు **'త్రిలింగదేశం' మనదేనోయ్ – తెలుంగులంటే మనమేనోయ్' రాయలుమనవాడోయ్ – పండిత రాయల్ మనవాడోయ్** అనే పాట రాశారు. శంకరంబాడి సుందరాచారి గారి **'మా తెలుగుతల్లికి మల్లెపూదండ – మా కన్నతల్లికి మంగళారతులు'** కూడా ఆ కాలంలో వెలుడిందే.

'తెలుగుతల్లి'ని కీర్తిస్తూ కరుణశ్రీ జంధ్యాల పాపయ్యశాస్త్రి గారు ఉత్తేజకరమైన పద్యాలు రాశారు. ఆంధ్రోద్యమంతో పాటు తెలుగు కవులు స్వాతంత్ర్యానికి స్వాగతం పలికారు.

**'పూల దోసిళ్ళెత్తరా – మన**
**పుణ్యవీరుల పాదరా**
**భారతము స్వేచ్ఛా వరమ్మును**
**బడిసినట్టి దినమ్మురా'**

అంటూ ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రిగారు ప్రస్తుతిస్తే – భారత గణతంత్ర దినాన్ని కీర్తిస్తూ పైడిపాటి సుబ్బరామశాస్త్రిగారు కవితాగానం చేశారు. ప్రజాకవి సుంకర సత్యనారాయణ 'స్వాతంత్ర్య పతాక' ప్రాశస్త్యాన్ని కొనియాడారు.

దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది కానీ, ఆంధ్ర రాష్ట్రం ఏర్పడలేదు. తెలుగు రచయితలు పిడికిళ్ళు బిగించారు. వ్యాసాలు, ఉపన్యాసాలు, పద్యాలు, గేయాల ద్వారా తమ నిరసననూ, ఆగ్రహాన్నీ ప్రకటించారు. పైడిపాటి, విశ్వనాథ, మల్లంపల్లి, శ్రీనివాస సోదరులు, జంపన చంద్రశేఖరరావు, అడవి బాపిరాజు, జాస్తి వెంకట నర్సయ్య, సుంకర, ప్రయాగ కోదండరామశాస్త్రి ప్రభృతులు ఆంధ్రరాష్ట్ర పోరాట సాహిత్యాన్ని సృష్టించారు.

**గుండెల్లో నేడేదో**
**కొత్త ఆశ తలెత్తింది**
**ఎండిన వృక్షం మళ్ళీ**
**ఎందుకో చిగిర్చింది'**

అంటూ కరుణశ్రీ 'నవోదయ' గీతం ఆలపించారు. తెలుగు తల్లి గుడి తలుపులు తీసి 'విశాలాంధ్ర'కు మార్గనిర్దేశం చేసింది.

1953 జూన్ 3 నుంచి డిసెంబరు ఒకటి వరకు కార్టూన్ కవి 'రాంభట్ల' రోజుకో గీతం రాశారు. 1954లో ఈ గీతాలు 'శత విషాణం' పేరుతో ప్రచురిత మయ్యాయి. విశాలాంధ్ర నిర్మాణాన్ని కాంక్షిస్తూ...

**'కోటి కంఠాలతో తెలుగులు నతమ్ము**
**ఆంధ్ర రాష్ట్రావతరణ శుభావసరము**
**గోరుచున్నారు. కలిసిపోగోరుచుందు**

రగ్రజుల తోడ వీలైన యంత వడిగా' అని దాశరథి చాటి చెప్పారు.

1956 నవంబర్ 1వ తేదీ 'ఆంధ్రప్రదేశ్' అవతరించడంతో వందలాది కవితా ఖండికలు వెలువడ్డాయి.

**ఏమానందము – ఏ మానందము**
**ఏమానందము ఈనాడు**
**ఇంటా బైటా ఎటు జూచిన అటు**
**ఎంతో సంబర మీనాడు'**

అంటూ 'ఆంధ్రావతరణం' పట్ల అనందాన్ని ప్రకటించారు శ్రీ కాళోజీ నారాయణ రావు.

'తెలుగు వాకిళ్ళలో తొలికూడి కూసింది' అంటూ నవోదయానికి నివాళులెత్తారు పల్లా దుర్గయ్య. అదో నవంబరు ఒకటి నవాంబరమ్మ'ంటూ 'ఐక్య త్రిలింగము'నకు ఆహ్వానం పలికారు వానమామలై వరదాచార్యులు.

**'తల్లి రానే వచ్చే – తడవాయె రారండు**
**చల్లగా మన తెలుగు తల్లి రానే వచ్చె**
**ప్రణమిల్లి జయగీతి – పాడండి మృదురీతి**
**ముక్కోటి తెలుగుల్లు మొరయుండి జయగీతి'**

అంటూ 'మాతృగీతి'ని తెన్నేటి సూరి ఆలపించారు.

ప్రజోద్యమంలో 'రుద్రవీణ'లు మీటి 'అగ్నిధార'లు కురిపించిన దాశరథి 'మహాంధ్రోదయం' కావ్య సంపుటిని ప్రకటించారు. 1956 నవంబర్ ఒకటి ఆంధ్రప్రదేశ్ అవతరణ సందర్భంగా ప్రఖ్యాత కవులు రాసిన పద్యాలతో ఆదర్శ సాహిత్యమాల 'ఆంధ్రావతరణము' పద్య సంకలనం వెలువరించింది. ఇలా ఎందరో పరవశించిన విశాలాంధ్ర ప్రదేశ్‌ను ముక్కలు చేయాలంటారా? ●


Beautiful City - Beautiful Hotel



DO NOT MISS

Foreverar your Serivice in the Heart of Visakhaparnam

HOTEL Daspalla

Suryabagh, Visakhapatna - 520 020, A.P., India.
Ph : 2564825 (6 Lines), 2563141 (4 Lines), Fax : 91-0891-2562043
E-mail : dspvizag1@rediffmail.com, Visit us at : www.daspallahotels.com
Call National Toll Free No. : 1800-425-4225


# అంతరాలను పెంచవద్దు! ఆంతర్యాల మధ్య చిచ్చు రేపవద్దు!

దేశం నానాటికీ కృష్ణపక్షపు చీకట్లలోకే దూసుకుని పోతూంది. దేశమనెడి దొడ్డవృక్షం ప్రేమలనెడి పూలెత్తవలెనోయ్

– అన్న మాట జనం పెదాల మీదకు కూడా రావడంలేదు. బాధ్యతకల వ్యక్తులు సహితమూ దుర్భాషలను ఆడుతున్నారు, దౌష్ట్యపరులౌతున్నారు.

ఆనాటు ఒక వేర్పాటు జిన్నా, హింసాత్మకపు రజాకర్లు ఉన్ననూ, ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్ (సరిహద్దు గాంధీ బిరుదాంకితుడు) వంటి సఖ్య ప్రదాతలైన ముస్లిము నాయకులుండేవారు – ఈనాడలాటి వారున్నారా అనే సందేహం పొసగడమే గాకుండా హిందూనాయకుల్లో సహితమూ హిందూ ద్వేషాలూ, అగ్రకుల ద్వేషాలూ విషనాగుల్లా బుసలుకొడ్తూ – సమాజ సఖ్యతకు విఘాతం కల్పిస్తున్నారు, సౌభాతృత్వాన్ని సహితమూ నశింపచేస్తున్నారు.

విషనాగుల్ని సహితమూ పూజించి, సంతోషంతో స్పందింపచేసిన ఈ దేశంలో తోటి మానవులే సాటి విషనాగులై విషం గ్రక్కడం, మనుషుల్ని మిడతల్లా మాడ్చివేయడాన్ని చూస్తుంటే ఇది అసుర సంస్కృతికన్నా హీనంగా తోస్తూన్నది.

నిత్యమూ సెకను సెకనుకూ కాశ్మీరులో జనం దహింపబడ్తున్నా, ముంబాయి, గోద్రా వంటి సంఘటనలు జరుగుతున్ననూ ప్రభుత్వాలు ప్రేక్షక వీక్షకులుగా ఉండడం పేడితనమేమో అనిపిస్తున్నది. పైగా ఆ అగంతక, దురంతక వర్గానికే దాసోహమంటూ – రిజర్వేషన్లు కల్పింపచేయడం స్వకుచమర్దనంగా కనిపిస్తున్నది.

సంస్కృతీపరంగా, సంపదపరంగా, సాంప్రదాయపరంగా, మేధాశీలపరంగా, భారతదేశ ప్రభుత్వం, పౌరనాయకులు తమ వారి కళ్లను తామే పొడవడం చూస్తూంటే – వీరు రాబందులు కన్నా హీనులౌతున్నారే అన్న వేదనా, ఆవేదనా కలుగుతున్నది. రాబందులు పార్థివ శరీరలపై తప్ప ప్రాణ శరీరాల మీద పడి, చంపవు, తినవు. ఈ తీవ్రవాదుల కేంవిరోగం – వారి మతం గానీ మత ప్రవక్తలు గానీ ఏవైనా హింసను ప్రబోధించారా, లేదే? బలవంతపు మత మార్పిడిల కొడంబడమన్నారా, ఒక రాష్ట్ర ముఖ్యమంత్రీ, ఒక కేంద్ర అధికార పార్టీ అధికార నేత్రా అన్యమత తీర్థం పుచ్చుకున్నందున, అంతర్యాలలో 'చిచ్చురేపి, అంతర్యాల మాలిన్యాన్ని పులుముకోవడం ఏంవి విజ్ఞతో విజ్ఞులు ఆలోచించాలి. ప్రతిపక్షాల వారు ప్రతి కక్షుల్లా ప్రతీ అనర్థానికి సవాలు విసరరాదు. ●

# సుమతీ శతకం

**రూపించి పలికి బొంకకు**
**ప్రాపగు చుట్టంబు నెగ్గు పలుకకు మదిలో**
**గోపించు రాజును గొల్వకు**
**పాపు దేశంబు సొరకు పదిలము సుమతీ!**

*భావం :* సాక్షాధారాలతో నిర్ధారాలతో నిర్ధారణ చేసిన అబద్ధమును నిజమని ఒప్పించే ప్రయత్నం, ఆప్త బంధువులను నిందించడం, కోపిష్టిని సేవించడం, పాపాలు చేసే ప్రాంతానికి వెళ్లడం ఎంతమాత్రం సరికాదు. ఈ విషయాలలో జాగ్రత్త అవసరం.

**లావుగల వానికంటెను**
**భావింపగ నీతిపరుడు బలవంతుండౌ**
**గ్రావంబంత గజంబును**
**మావటివాడెక్కినట్లు మహిలో సుమతీ!**

*భావం :* ఎంతో పెద్దదైన ఏనుగు బలంలో చిన్నవాడైన మావటికి లొంగిపోయి చెప్పినట్లు వింటుంది. అలాగే శారీరక బలం ఎంత ఉన్నా బుద్ధిబలం కలిగిన వాడే నిజమైన బల వంతుడు.

**వఱదైన చేనుదున్నకు**
**కఱవైనను బంధుజనుల కడకేగకుమీ**
**పరులకు మర్మము సెప్పకు**
**పిఱికికి దళవాయితనము బెట్టకు సుమతీ!**

*భావం :* వరద వల్ల మునిగిపోయిన పొలాన్ని మళ్లీ దున్నడం ఎంత మాత్రం మంచిదికాదు. అన్నం లేక అలమటి స్తున్నా బంధువుల దగ్గరకు వెళ్లడం కూడా సరికాదు. ఇతరుల రహస్యాలను ఎన్నటికీ వెల్లడి చేయకూడదు. పిరికి వాడికి సైన్యాన్ని నడిపించే పదవి ఎన్నటికీ ఇవ్వకూడదు. ●

# జీ.వి. రావ్ పేజీ

**THE IDEAL OF WOMANHOOD IN INDIAN IS MOTHERHOOD-THAT MARVELLOUS, UNSELFISH, ALL SUFFERING, EVER FORGIVING MOTHER.**

(గోటేటి వేంకటేశ్వరరావు)

- స్వామి వివేకానంద



నాన్నగారు అమెరికా వెడుతూ నాలుగు నెలల ప్రముఖాంధ్రను క్రమం తప్పకుండా తీసుకువచ్చే బాధ్యతను అప్పగించి వెళ్ళారు. ప్రధానమంత్రి విదేశీయానం వెడుతూంటే సహ మంత్రులు వరుసగా నిలుచుని పూలబొకేలు ఇచ్చి సాగనంపినట్టు ఆయన్ను సాగనంపాను. కాని ఒక పత్రికను నిర్వహించడం అందునా దానిలోని వ్యాసాలు ప్రతి పేజి ఏరికూర్చిదిద్దడం సామాన్య విషయం కాదు. అదీ తెలుగు కోసం కృషి చేస్తున్న పత్రిక. వ్యాసం బాగుండాలి. రాశీ బాణీ బాగుండాలి, ఎవరినీ నొప్పించకూడదు. ఇది కత్తిమీద సాము వంటిదే. ఆయన వున్నప్పుడు రాసి ఆయన అంగీకారంతో ముద్రితం అవ్వడం వేరు, అన్ని బాధ్యతలు నేనే తీసుకుని నిర్వహించడం వేరు. అందునా విపరీతమైన ఒత్తిడిలో, అయినా భగవంతునిపై భారం వేసి ఈ మే సంచిక తయారుచేసాను. ఇందు ఏ పొరపాట్లున్నా పూర్తి బాధ్యత నాదే. ఈ నాలుగు నెలల ప్రముఖాంధ్రను కర్త–కర్మ–క్రియ ఈ త్రివిధ బాధ్యతలు నావిగానే నిర్వహించాలి.

## తల్లిని మించిన దైవం లేదు

అమ్మ మమ్మల్ని విడిచివెళ్ళి దైవసాన్నిధ్యం చేరుకుని ఇప్పటికి 16 సంవత్సరాలయ్యింది. ప్రతి సంవత్సరం ఏప్రిల్ నెలలో అమ్మను గురించి ఒక నాలుగు మాటలు రాస్తూ వుంటాను. చెప్పుకోలేని ఒత్తిడి, ఇబ్బందులవల్ల గత 3 నెలలుగా ప్రముఖాంధ్ర జీవిరావ్ పేజీ సరిగ్గా రాయటం లేదు. మళ్ళీ ఈ నెల నుంచి క్రమం తప్పకుండా రాయాలని నిర్ణయం తీసుకున్నా. ఇలా అనుకున్నదే తడవు అమ్మ కళ్ళ ముందు నిలిచింది.

నాకు అమ్మంటే మానవాకృతి ధరించిన దేవతామూర్తి. ఎప్పుడూ తలుచుకుంటూ వుంటాను. అమ్మ ఫోటో ముందు నిలబడి కష్టం, సుఖం, బాధ, బరువు చెప్పుకుంటూ వుంటాను. మా కుటుంబం మొత్తం ఆవిడ చుట్టూ తిరుగుతూ వుండేవారం. నాన్న కష్టపడి సంపాదించిన సంపాదనను తీరువుగా ఖర్చుపెడుతూ, పొదుపుగా ఆలోచన చేస్తూ ఒక్కొక్క ఇటుకగా పేర్చినది మా వెంకటసాయి నిలయం. అది మా పాలిట ఆనందనిలయం. అక్కడి దేవత మా అమ్మ. మేము కోప్పడినా, దెబ్బలాడినా, అలిగినా, అల్లరి చేసినా, బతిమలాడినా, అక్కున చేర్చుకున్న ఆదరించినా అన్నీ అమ్మే. ఆవిడ వున్నంతవరకూ కష్టం వచ్చినా పెద్దగా తెలిసేది కాదు. అందరి కష్టాలు తన కష్టంగా చేసుకుని తను బాధపడేది. పూజలు, వ్రతాలు, ఉపవాసాలు, మొక్కులు మా కోసం అన్నీ అమ్మే చేసేది. ఇప్పుడు కష్టసమయంలో అమ్మ లేదే అని బాధగా వుంది. ఎవరికి చెప్పుకోవాలి. ఎవరు ధైర్యం ఇస్తారు? అయినా అమ్మ నాతోడుగా వుందని, వుంటుందని భావిస్తూ ముందుకెళ్ళి పోతుంటాను. ఆ వెంకటసాయి నిలయంలో ఎన్ని పూజలు చేశారో, ఎందరు స్వామీజీలు వచ్చారో ఎన్ని అన్నసంతర్పణలు జరిగాయో! ఎందరికి ఆతిథ్యమిచ్చిందో, అన్నపూర్ణా నిలయంగా వుండిన వెంకటసాయి నిలయం, ఆ సేవలు, పూజలు వూరికే పోతాయా? సనాతన ధర్మం పట్ల భక్తి విశ్వాసాలు వున్నవాడిని అందుకే పైలోకం నుండి చూస్తూ వుందని, దీవిస్తూ వుంటుందని నన్ను ఎల్లవేళలా కాపాడుతూ వుంటుందని అచంచల విశ్వాసం. నన్ను కన్నతల్లి అనంత కరుణామూర్తి. అమ్మ స్మృతులు జీవన గమ్యంగా, అమ్మ ఆలోచనలు మార్గదర్శకంగా, జరిగేదంతా అమ్మ నిర్ణయంగా భావిస్తూ తల్లిని మించిన దైవం లేదు.

**జన్మనిచ్చిన తల్లి జగమునే సృజియించు**
**రక్తమాంసమిచ్చి రక్షజేయు**
**తల్లికన్న వేల్పు ధరణిలో నెవ్వరు**
ఎవ్వరూ లేరు అమ్మే దైవం!

## నాన్నగారు అమెరికా ప్రయాణం

గత రెండేళ్ళుగా కాస్త ఆరోగ్యం బాగా లేక ఓపిక తక్కువయ్యి ఎక్కడకు వెళ్ళకుండా ఇంటి దగ్గరే వున్న నాన్నగారు వున్నట్టుండి గత రెండు నెలలుగా నేను అమెరికా వెడతాను, ఒక రెండు నెలలు వుండి వస్తాను అన్నారు. ఇంటిలో అందరూ వద్దని వారించాం. అయినా వినలేదు. పట్టినపట్టు విడువలేదు. 86 ఏళ్ల వయస్సులో ఒంటరిగా కష్టం అన్నాం. అయినా వినలేదు. ఆఖరికి ఎలాగైతేనేం ఏప్రియల్ 5న బయలుదేరి అమెరికా న్యూజెర్సీ నగరానికి వెళ్లారు. ఆ భగవంతుని దయ వల్ల జాగ్రత్తగా ఇబ్బందులులేవీ లేకుండా చేరారు. కులాసాగా వున్నారు. ఇక ప్రముఖాంధ్ర మేటర్ అక్కడి నుండి వస్తుంది. లేదా నేను రాయవలసి వస్తుంది. ఇక రెండు మూడు నెలలు మీరందరూ నన్ను భరించక తప్పదు.

## రాజకీయ కలాలు వృత్తివర్ణ కులాలను కలుషితం చేస్తున్నాయ్?

‘కులము కన్నా గుణం మిన్నా కులంలో మలం విసరకురన్నా– అన్నాడో ప్రాచీన జానపద కవి. వృత్తి గుణవిభాగం చేసిన కులాన్ని ఒక్క కలం గీతతో కలుషితం చేసిన మన రచయితలు కూడా ఉన్నారు. వస్త్రం నేతలోని పడుగూ పేక నూలుల్లా చాతుర్వర్ణ కులాలను ఒకరికొకరు సహకరించుకునేట్టుగా అనుసంధాన పరిచారు. స్వాతంత్ర్యానన్తరమ్ రాజకీయం దీన్ని బాగా క్యాష్ చేసుకున్నది.

ఓసారి ఓ నాయకుణ్ణి ఓ వ్యాపారి రైలు ప్రయాణం చేస్తూ ‘మీది ఏ కులమండీ’ – అన్ని ప్రశ్నించాడు. ఆ ధవళ ఖద్దరు వస్త్రధారి నవ్వుతూ, నాది ఏ కులమో నాకే తెలియదండీ!’ అన్నాడట. ‘అయితే మీరు ‘అనాథ’లా అని ప్రశ్నించాడటా వర్తకుడు.

‘అదేం లేదండి– నాకో భార్య ఉంది. నేను నాథుణ్ణే’ అనబోయాడట గానీ, అనలేదట. ఉద్రేకమూ పడలేదట. శాంతంగా, చిన్మయ వదనంతో వినండి శేట్‌గారూ – ఉదయం లేచి నా దొడ్డి శుభ్రం చేసుకునేటప్పుడు నేను పాకీవాణ్ణి. చెప్పులు శుభ్రం చేసుకునేటప్పుడు చర్మకారుణ్ణి, బయటకు వెళ్ళి దుస్తులు ఉతుక్కుని, ఇస్త్రీ చేసుకునేప్పుడు చాకల్ని. డబ్బును లెక్కపెట్టుకునేటప్పుడు షావుకారుని. బోధలన్ని చేసేటప్పుడు బ్రాహ్మణుణ్ణి. అన్యాయాన్ని ఎదురించేటప్పుడు క్షత్రియుణ్ణి. – ఇన్నివృత్తుల్ని చేసే ఈ సగటు మానవుడిది ఏ కులమో మీరే చెప్పండి’ అన్నాడటాయన వినయంగా. ఆ సేట్‌గారు నోరు మెదపలేదు. క్షణం ఆగి– ‘అయ్యా తమ నామధేయం చెప్పండి’ అని అడిగారట. ఇంతలో ఆ ఖద్దరు వస్త్రధారి దిగే స్టేషన్ వచ్చిందట. ప్రవేశద్వారం దగ్గరకి కొందరు పూల దండలతో, జయ జయ ధ్వానాలతో ముకుళిత హస్తాలతో స్వాగతిస్తూ, ‘ఆచార్య జె.బి. కృపలానీ జిందాబాద్’ అంటూ నినదించేసరికి వ్యాపారి విస్తుపోయాడట. ఆయన స్టేషన్‌లో దిగుతూ నేను ‘భారతీయుణ్ణి’ కృపలానీ నామధేయుణ్ణి’ అంటూ చూశారట.

కులాల గురించి, రాజకీయ పార్టీల గురించీ చర్చించుకుంటూ, రిజర్వేషన్ల పేరుతో కొన్ని కులాల్ని తమ ఇనుప పాదాల క్రింద తొక్కివేస్తున్న అధికార, ప్రతిపక్ష రాజకీయ పార్టీల వాళ్ళను చూస్తుంటే జాలి వేస్తున్నది.

స్వాతంత్ర్యం వచ్చేవరకూ కలిసికట్టుగా ఉండి, ఇప్పుడు ఓ వర్గాన్ని అణగద్రొక్కే విధంగా ఉన్నవారిని చూసి ఏమనాలి, ఏమనుకోవాలి! అక్షర జ్ఞానులైన మీరే చెప్పండి. మీ కొట్లాటలు మానుకోండి!

## హిందూత్వమనేది మతం కాదు-
## మతంతో ముడివేయరాదు!

ఆధ్యాత్మిక తత్త్వంతో ముడివడిందే హిందూత్వం. దీన్నొక మతంగా మలిచి, భారతదేశం నుంచీ తరిమివేయాలని ఆధునిక (వలసవచ్చిన) పౌరులూ, ఓటుకు కరువు వాచిన రాజకీయ నాయకులూ చేస్తున్న కుట్రను చూసి జాలిపడ్తున్నాం. వారి హింసా విధానానికీ, హిందూపరమైన అహింసాతత్వానికీ ఎన్నో ఆమడల దూరం ఉన్నది. హిందూ సాంప్రదాయమైనా, సింధూ నాగరికతయైనా, సనాతన ధర్మం నుంచీ పుట్టినవే! మనకు కానీ, మనకు సంబంధంలేని 'హిందూ' పదాన్ని మనపరంగా చేసుకున్నాం.. మనకున్న 'భారత'పదాన్ని హితైష విధానాన్ని మనం మరచి పోతున్నామనడం మన దౌర్భాగ్యానికి ప్రబల నిదర్శనం.

మన ఆధ్యాత్మికతత్వం 'మతం' కాదు. మనం 'హిందూమతం'గా అభివర్ణించు కుంటున్న ధర్మం ఒకరిచే స్థాపింపబడినది కాదు. ఇది దైవదత్తమైనది. మానవతను చిగురింపచేసేదీ, సంఘంలో సమాజంలో న్యూన్యతా భావాన్ని సడలించి, మాన్యతా భావాన్ని పెంపొందింపచేసేది. ఆంగ్లంలో చెప్పాలంటే 'ఇట్ డీల్స్ విత్ లవ్. ఇట్ డీల్ విత్ సోల్, డీల్సు విత్ బ్రెత్, డీల్స్ విత్ కైండ్‌నెస్, డీల్స్ విత్ లైఫ్'. మానవత్వం, ఆత్మ ప్రాణం, ప్రేమ, దయ, క్షమలతో బ్రతుకు సాంద్రతని పెంచుతూ, అవివేకం, అసత్యం, అహింస, బుద్ధి జాడ్యములను రూపుమాపే సమస్త శక్తులూ సనాతన ధర్మంలో ఉన్నాయ్. సనాతన ధర్మ స్వరూపమే హిందూత్వం. హిందూత్వం ద్వారా హిందూ దేశంలోని సమస్త సంపదలనూ అనుభవిస్తూ హైందవ సంస్కృతిని కాలరాయాలనే స్వార్థపరులెందరో ఈ దేశంలో పెరిగి పోతున్నారు. నేను నా వాళ్లే తక్క నా ఇరుగుపొరుగులో సమస్త ప్రాణులూ జంతు వృక్ష, పృథ్వీజని తమంతా సుఖ జీవనం సాగించాలనెడి ధ్యాస, అధిక సంఖ్యాకులకు లేకపోవడం ఈనాటి దేశంలోని అస్తవ్యస్త అవస్థలకు కారణమవుతూంది. ఈ అవస్థల్నుంచీ మారాలంటే – ఇప్పుడున్న నాయక శ్రేణి, హైందవ ద్వేషం దృక్పథం మారాలి! సర్వజీవ శ్రేణినీ, ప్రేమించే సౌజన్య సాభాతృత విరాజిల్లాలి. లేనిచో భరత ఖండము ఖండ ఖండములుగా ముక్కముక్కలుగా విడివడే ప్రమాదం ఉన్నది.

## ఉత్తమమైనదానిని ఉత్తమమైనదే
## మెచ్చుకోగలదు!

మనిషిలోని అన్ని దుర్గాణలకీ కారణం అహంకారం. మన దేశంలో ఇప్పుడు జరుగుతున్న కొన్ని సమస్యలకు కారణం, అప్రజాస్వామిక కార్యనిర్వహణలే. కేవలం వారు పదవిలో ఉండటం కోసం అడ్డదారులు తొక్కుతూ ప్రజలను జాతులుగాను, మతాలుగాను వేరుచేస్తూ వారియొక్క పబ్బం గడుపుకుంటున్నారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అంటూ నినాదాలు చేస్తూ, వాటిని ఏ విధంగా దురుపయోగం చేస్తున్నారో పెద్దలకు, మేధావులకు తెలుసు! కాని అందరూ ఎందుకు నోరు మెదపటం లేదు? అలాగే స్వేచ్ఛ అంటే చాలామంది ఎవరికి తోచినట్టుగా వారు జీవించడంగా అనుకుంటున్నారు. ఈమధ్య టి.వి.లో ఒక అమ్మాయి మాట్లాడుతూ, ఆవిడ ఏమి తినాలో, ఎలాటి దుస్తులు ధరించాలో వాటికి నియమాలు, నిబంధనలు ఉండకూడదు. అదే ఆవిడగారి దృష్టిలో స్వేచ్ఛ అంటే.

పెద్ద మనుషులలాగా, బడా నాయకుల లాగా కనబడే వారందరూ వారి స్థాయికి తగ్గట్టుగా లేరు. వారియొక్క సుఖాల కోసం, పదవి కోసం విలువలను దిగజారుస్తున్నారు. చట్టాలను మారుస్తున్నారు. ఆఖరికి సుప్రీంకోర్టు తీర్పులను కూడా సవరణలు చెయ్యడానికి సాహసిస్తున్నారు. నటీనటులు నీతి న్యాయం, మానం, మర్యాదల్నీ వదిలేసి జనాన్ని తప్పుదోవపట్టిస్తున్నారు. రాజకీయ నాయకులు ఒకరిపై ఒకరు బురద చల్లుకుంటూ ప్రజల విశ్వాసాన్ని, నమ్మకాన్ని కోల్పోతున్నారు. ప్రధాన పార్టీలన్నీ గెలుపును లక్ష్యంగా చేసుకొని ఎవరికి తోచినవి (నోటికి వచ్చినవి) చెపుతూ జనులను మభ్యపెడుతున్నారు. జనులకు కూడా ఎవరిని ఎన్నుకోవాలో తెలియని గందరగోళ పరిస్థితి కలుగుతున్నది. ఇట్టి పరిస్థితిలో జనానికి మంచి ఏదో, చెడు ఏదో నచ్చచెప్పే నాయకులు కరువయ్యారు. స్వామి వివేకానందవంటి స్వాములు, సర్దార్ వల్లభాయ్ పటేల్ వంటి నాయకులు, భగత్‌సింగ్, అల్లూరి సీతారామరాజు వంటి త్యాగులు లేకపోవటం మన దురదృష్టమే అనుకోవాలి.

* * *

## సిగ్గుచేటు

ఇదివరలో పత్రికా ప్రతినిధులు అంటే గౌరవ మర్యాదలుండేవి. వారిని ప్రత్యేకంగా చూసేవారు. సముచిత స్థానం యిచ్చి గౌరవించేవారు. వారికి నీరాజనాలు అర్పించేవారు. వారికంటూ ప్రత్యేక స్థానం, గౌరవం, మర్యాదలు వుండేవి. ప్రెసిడెంట్, ప్రధాన మంత్రుల నుంచి ముఖ్యమంత్రులు, గవర్నర్ల దాకా సినిమా తారల నుంచి, వ్యాపారవేత్తల దాకా క్రీడాకారుల నుంచి ప్రభుత్వ అధికారుల దాకా ప్రతికల వారిపట్ల ప్రత్యేక గౌరవమర్యాదలుండేవి. కాని ఈ మధ్య కాలంలో అలాటి పరిస్థితి లేదు. టీ.వి. ఛానెల్స్ వచ్చాక పరిస్థితి మరీ అధ్వాన్నం. ప్రజలకు ఎవరిని నమ్మాలో కూడా తెలియటం లేదు. ఇదివరలో పైన తెలిపిన పెద్దలందరూ ప్రతికలవారి చుట్టూ తిరుగుతూ వారిని గురించి వ్యాసాలు రాయాలని అడుగుతూ వుండేవారు. కాని ప్రస్తుతం ప్రతికలవారే వారిచుట్టూ తిరుగుతూ పడిగాపులు పడుతూ ఒకటికి నాలుగుసార్లు తిరిగి వారిని గురించి వ్రాయటం ప్రారంభించాక ఓస్ ఇంతేనా అన్నట్టుగా వుంటున్నారు. కాబట్టి పత్రికల వారందరూ మన యొక్క పూర్వపు వైభవాన్ని ప్రదర్శించాలని కోరుకుంటూ ఇక్కడ నార్ల వెంకటేశ్వరరావు గారి పద్యాన్నీ గుర్తు చేస్తున్నాను.

**పత్రికొకటున్న పదివేల సైన్యము**
**పత్రికొక్కటున్న మిత్రకోటి**
**ప్రజకు రక్షలేదు పత్రిక లేకున్న**
**వాస్తవమ్ము నార్లవారి మాట.**

ఒక పత్రిక పదివేల సైన్యముతోను, కోటి మిత్రులతోను సమమైనదంటూ పత్రిక ప్రజలకు రక్ష అని, సమాజంలో మంచి చెడులను పత్రికలు ఎత్తి చూపాలని, అలా నిర్భీతితో సాగే పత్రికలే ప్రజలకు రక్షణగా వుంటాయిని నార్లవారు చెప్పారు. మీడియావారికి సమాజం పట్ల బాధ్యతాయుతంగా నడుచుకోవలసిన అవసరం ఎంతైనా వుంది. సెన్సేషనలిజమ్ పేరిట ఏవి పడితే అవి వ్రాయకూడదు. చూపకూడదు. ఈ మధ్య కొన్ని ప్రతికల్లో భర్తకు తెలియకుండా తప్పులు చేసే ఆడవారు ఎంతమంది, పెళ్ళికాకుండా చెడిపోయిన పిల్లలు ఎంతమంది, ఆర్మీలో ముస్లింలు ఎంతమంది, సిక్కులను, ముస్లింలను ఎందుకు సెక్యూరిటీ గార్డులుగా పెట్టుకొనటం లేదు వంటి కథనాలు వ్రాస్తున్నారు. వీటి పరిణామాలు దారుణంగా వుంటాయి. పత్రికలు, టి.వి.లు పాపులారిటీ కోసం ఇలా వ్రాయటం భావ్యం కాదు. అలాగే ఈ మధ్య స్వలింగ సంపర్కంపై డిబేటు, ఆడవారు గుడిలో ఎందుకు పూజలు చెయ్యకూడదు వంటి డిబేట్‌లు, మరణశిక్షలు వుండవచ్చా? లేదా? వంటి డిబేట్‌లు మంచివి కావు. అందరి మంచిచెడ్డలు ఎత్తిచూపే మీడియావారు బాధ్యతతో వ్యవహరిస్తే మంచిది. ●

